మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

విద్యార్థులు ఉత్తమ జిపిఎ సాధించేలా ఉపాధ్యాయులు కృషిచేయాలి :ఎమ్మెల్యే

ఎంఈఓకు డిజిటల్ పుస్తకాలు అందజేస్తున్న ఎమ్మెల్యే

మహబూబ్‌నగర్ బ్యూరో,ఫిబ్రవరి21 ప్రభాతవార్త:పదవతరగతి పరీక్షల్లో మంచి జిపిఎలను విద్యార్థులు సాధించేందుకు కృషి చేయాలని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం మహబూబ్‌నగర్ గ్రామీణ మండలానికి చెందిన రాంచంద్రాపూర్, ధర్మాపూర్, మణికొండ, కోడూరు, కోటకదిర, గాజులపేట, ఫతేపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు ఎమ్మెల్యే ఆత్మీయ కానుక 2డి/3డి డిజిటల్ కంటెంట్ స్టడీ మెటీరియల్స్‌ను ఆయా పాఠశాలల ప్రధానాచార్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహబూబ్‌నగర్ జిల్లాను పదవ తరగతి పరీక్షల్లో మొదటి స్థానంలో నిలిపేందుకు ప్రతి ఒక్కరూ తప్పకుండా కృషి చేయాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రవిందర్, ఎంఈఓ జయశ్రీ, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కృష్ణయ్య, వెంకటేశ్వరమ్మ,ఉషా, రవిందర్‌గౌడ్, ఖాజా, రహిమాన్, వెంకటమ్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

డీఈఓ రవిందర్, మండల విద్యాధికారులకు డిజిటల్ పుస్తకాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

లోపాలున్న ఈవిఎంలను జాతీయ ఎన్నికల
ఈసీఐఎల్‌కు తరలింపు: కలెక్టర్ సంతోష్

గద్వాల్ ప్రతినిధి ఫిబ్రవరి 21 ప్రభాతవార్త: సంఘం ఆదేశాల మేరకు మొదటి స్థాయి తనిఖీలో లోపాలున్న ఈవియం యంత్రాలను ఈసిఐఎల్ హైదరాబాద్‌కు తరలించడం జరిగిందని జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి బి.ఎం.సంతోష్ తెలిపారు. బుధవారం జిల్లా పిజెపి సముదాయంలో ఉన్న ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను గోదామును రాజకీయ పార్టీ ప్రతినిధుల సమక్షంలో ఓపన్ చేసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మొదటిస్థాయి తనిఖీలో లోపాలున్న 34 బ్యాలెట్ యూనిట్లు, 2 కంట్రోల్ యూనిట్లు, 5 వివి ప్యాట్లు తెలంగాణ శాసనసభ ఎన్నికలు 2023 లో నాన్ ఫంక్షనల్ బి కేటగిరి 18 వివి ప్యాట్స్ యంత్రాలను ఈసిఐఎల్ హైదరాబాద్‌కు తరలించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సి సెక్షన్ సూపరింటెండెంట్ నరేశ్, తహసీల్దార్ వెంకటేశ్వర్లు,ఎన్నికలసిబ్బంది,వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఈవిఎంలను పరిశీలన చేస్తున్న కలెక్టర్

ఎత్తుకు తగ్గ బరువు లేని పిల్లలకు ఆరోగ్య పర్యవేక్షణ చేయించాలి..

డీడబ్ల్యూవో, సీడీపీఓలు,అంగన్‌వాడి సూపర్‌వైజర్లతో సమీక్ష సమావేశం కలెక్టర్

వనపర్తి ప్రతినిధి ఫిబ్రవరి 21 ప్రభాతవార్త: జిల్లాలోని అన్ని అంగన్‌వాడీల పరిధిలో ఎత్తుకు తగ్గ బరువు సామ్ మామ్ లేని పిల్లల్ని తప్పనిసరిగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పంపి ఆరోగ్య పర్యవేక్షణ చేయించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో డీడబ్ల్యూవో, సీడీపీఓలు , అంగన్‌వాడి సూపర్ వైజర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని అంగన్‌వాడీల పరిధిలో ఎత్తుకు తగ్గ బరువు సామన మామ్ లేని పిల్లల్ని తప్పనిసరిగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పంపి ఆరోగ్య పర్యవేక్షణ చేయించాలని తెలిపారు. అంగన్‌వాడీలు ఆశావర్కర్లతో సమన్వయం చేసుకుని ఈ పని పూర్తి చేయాలని సూచించారు. ప్రతి అంగన్‌వాడి పరిధిలో గర్భినులు, బాలింతలతో ఒక గ్రూప్ కమిటీ క్రియెట్ చేసి ప్రతి నెల వారికి పోషకాహారం గురించి సమావేశాలు నిర్వహించాలని తెలిపారు. గర్భినులు ఏమి తినాలి, ఎలాంటి వ్యాయామం చేయాలనే అంశంపై బుక్లేట్ తయారు చేసి పంపిణీ చేయాలని సూచించారు. అంగన్‌వాడీలు ప్రతి 10 రోజులకు ఒకసారి గర్భినులకు ఫోన్ చేసి మాట్లాడి వారి సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి కృషి చేయాలన్నారు. అంగన్‌వాడీలలో మౌలిక సౌకర్యాలకు సంబంధించి ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తేవాలని వెంటనే పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.అంగన్‌వాడీలలో తాగునీటి, ఇతర సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఇందులో రాజీ పడవద్దని చెప్పారు. బియ్యం పంపిణీకి సంబంధించి ఆలస్యం అవుతోందని సూపర్‌వైజర్లు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా దానిని వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో డిఎంహెచ్ఓ జయ చంద్ర మోహన్, డీడబ్ల్యూవో లక్ష్మీబాయి, డీఎస్వో శ్రీనాథ్, సీడీపీవోలు, సూపర్‌వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి..

మధ్యాహ్న భోజనం పై ఎమ్మెల్యే ఆరా

ఆలంపూర్ ఫిబ్రవరి 21 ప్రభాతవార్త: విద్యార్థులకు నాణ్యమైన భోజన వసతితో పాటు నాణ్యమైన విద్యను అందించాలని ఎమ్మెల్యే విజయుడు ఉపాధ్యాయులకు సూచించారు. బుధవారం జోగులాంబ గద్వాలజిల్లా రాజోలి మండల పరిధిలోని ముండ్లదిన్నే గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలను ఆయన సందర్శించారు. విద్యార్థులకు అందించే మధ్యాహ్నం భోజనం, రోజు వారి మెనూ, అందిస్తున్న సౌకర్యాలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజనం చేశారు. ఎమ్మెల్యే వెంట బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న ఎమ్మెల్యే

పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే :ఆలంపూర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే విజయుడు బుధవారం సుడిగాలి పర్యటన చేశారు. నియోజకవర్గంలో బొంకూర్, రాజోలి, ముండ్లదిన్నే, ఈడిగోని పల్లి, ఎక్లాస్‌పురం,ఉత్తనూర్,అయిజ,వంటి పలుగ్రామాల్లో జరిగిన వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఎమ్మెల్యే వెంట స్థానిక నాయకులు పాల్గొన్నారు.

పాలమూరు ఎండబెట్టిన్రు..

- పదేండ్లు బిజేపి, బిఆర్ఎస్ చేసిందేమి లేదు
- ఒక్క ప్రాజెక్టు పూర్తి చేయలే.. - కొత్తగా ఒక్క ఎకరాకూ నీళ్లివ్వలే..
- వారంలో మరో 2 గ్యారంటీలు అమలు..
- కోస్గి బహిరంగ సభలో సీఎం రేవంత్‌రెడ్డి
- నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల పథకానికి శ్రీకారం
- రూ.4400కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు
- హాజరైన మంత్రులు, ఎమ్మెల్యేలు

బహిరంగ సభలో మాట్లాడుతున్న సీఎం రేవంత్‌రెడ్డి

మహబూబ్‌నగర్‌బ్యూరో,ఫిబ్రవరి21,ప్రభాతవార్త:పదేండ్లు అధికారంలో ఉండి పాలమూరుకు బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిందేమీ లేదని, పాలమూరు ఎండబెట్టారని సీఎం రేవంత్‌రెడ్డి దుయ్యబట్టారు. నారాయణపేట జిల్లా కోస్గి పర్యటనలో భాగంగా రూ.4400 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం మహిళా సంఘాలతో సమావేశం నిర్వహించారు. అనంతరం సాయంత్రం కోస్గిలో ఏర్పాటుచేసిన బహిరంగ సభలు సీఎం ప్రసంగించారు. జెడ్పీటీసీ, ఎమ్మెల్సీ,ఎమ్మెల్యే,ఎంపీగా గెలిచి ప్రజల అభిమానం గుండెల నిండా ఉన్నందుకే నేడు సీఎంగా తిరిగి వచ్చానని చెప్పారు. పాలమూరు ఆదరించి, ఆశీర్వదించి అక్కున చేర్చుకున్నదని పేర్కొన్నారు. కేసీఆర్ కరీంనగర్‌లో నిలబడితే ఓడిపోతాననే భయంతో నాడు అక్కడి నుంచి పాలమూరుకు వలస వస్తే మహబూబ్‌నగర్ నుంచి మనం గెలిపించి ఆదరిస్తే తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత పదేండ్ల పాటు ముఖ్యమంత్రిగా ఉండి పాలమూరుకు చేసిందేమీ లేదన్నారు. పాలమూరు ప్రాజెక్టు ప్రారంభించి కాంట్రాక్టర్లకు డబ్బులు కట్టబెట్టి ఒక్క ఎకరాకైన నీళ్లివ్వలేదన్నారు. పాలమూరు గడ్డకు, ఇక్కడి బిడ్డలకు క్షమాపణ చెప్పి మళ్లీ ఇక్కడ అడుగు పెట్టాలని, ఓటు అడగాలని డిమాండ్ చేశారు. నమ్మించి నట్టేట ముంచాడని దుయ్యబట్టారు. ఆనాడు చిన్నారెడ్డి ప్రారంభించిన తెలంగాణ ఉద్యమంలోకి చీమలు పెట్టిన పట్టులోకి పాములు జొర్రినట్లు ఉద్యమంలో వచ్చి తెలంగాణను పట్టిపీడించాడని ఆరోపించారు. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు ఛీకొట్టినా ఏమొఖం పెట్టుకొని మళ్లీయాత్ర చేస్తున్నారని ప్రశ్నించారు. ఉమ్మడి పాలమూరులో 14అసెంబ్లీ స్థానాల్లో 12 స్థానాల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను బండకేసి కొట్టినా బుద్ధిరాలేదన్నారు. భీమా, కోయిల్‌సాగర్, నెట్టెంపాడు, కల్వకుర్తి, ఎస్ఎల్‌బీసీ, దేవాదుల, ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు పూర్తి చేశావో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. 2లక్షల కోట్టు ప్రాజెక్టులకు ఖర్చు చేసి ఒక్క ప్రాజెక్టు కూడా పూర్తి చేయలేదన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన అన్యాయం కంటే, నీళ్ల దోపిడి కంటే సీఎం కేసీఆర్ హాయంలోలో తెలంగాణకు ఎక్కువ అన్యాయం జరిగిందని ఆరోపించారు.లెక్కలతో సహా శాసన సభలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వివరాలు వెల్లడించిన విషయాలను గుర్తుచేశారు.ఉమ్మడిఆంధ్రప్రదేశ్‌లో నీళ్లు, నిధుల దోడిపీ జరిగితే ప్రశ్నిస్తారని తెలంగాణ నాయకులంటే ఒక భయం ఉండేదన్నారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్,పోతిరెడ్డిపాడు. ముచ్చుమర్రి, మాల్యాల ప్రాజెక్టులపేరుతో రోజుకు 12టీఎంసీల నీళ్లు ఆంధ్రాకు తరలించుకుపోతుంటే సీఎం జగన్‌మోన్‌రెడ్డిని ప్రగతి భవన్‌కు - మిగతా4లో..

బహిరంగ సభకు హాజరైన ప్రజలు

సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన వివరాలు..

- కొడంగల్ నియోజకవర్గం కోస్గిలో స్విచ్‌ఆన్‌చేసి ఒకేసారి రూ.4,369,143 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- రూ.2,945 కోట్లతో నారాయణపేట, కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ పథకానికి శంకుస్థాపన
- రూ.6.8 కోట్ల అంచనా వ్యయంతో కొడంగల్‌లో ఆర్‌అండ్‌బి అతిథి గృహ నిర్మాణానికి శంకుస్థాపన
- రూ.344.5కోట్ల అంచనా వ్యయంతో కొడంగల్ నియోజకవర్గ వ్యాప్తంగా సింగిల్ లేన్ నుండి డబుల్ లేన్ రోడ్లు, వాటి విస్తరణ, పలు బ్రిడ్జిల నిర్మాణాలకు శంకుస్థాపన
- రూ.27.886 కోట్లతో వికారాబాద్ జిల్లాలో బిటి రోడ్డు సదుపాయం లేని మారుమూల గిరిజన ప్రాంతాలకు రోడ్లు వేసేందుకు శంకుస్థాపన
- రూ.5కోట్లతో గిరిజన సంక్షేమ హాస్టల్ భవనానికి భూమిపూజ
- రూ.25 కోట్లతో మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ శాశ్వత భవనానికి శంకుస్థాపన
- రూ.40కోట్లతో సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన
- రూ.7.13కోట్లతో దౌల్తాబాద్ జూనియర్ కాలేజీకి శంకుస్థాపన
- రూ.7.13కోట్లతో బొంరాస్‌పేట జూనియర్‌కాలేజీకి శంకుస్థాపన
- రూ.25కోట్లతో నీటూర్ గ్రామం, దౌల్తాబాద్ మండలం మహాత్మా జ్యోతిరావుపూలె బిసి రెసిడెన్షియల్ స్కూల్/ కాలేజీకి శంకుస్థాపన
- రూ.360కోట్లతో చంద్రకల్ గ్రామం, దౌల్తాబాద్ మండలంలో నూతన వెటర్నరీ కాలేజీ నిర్మాణానికి శంకుస్థాపన
- రూ.30కోట్లతో కోస్గి మండల కేంద్రంలో ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాలకు శంకుస్థాపన
- రూ.11కోట్లతో మహిళా డిగ్రీ కళాశాల శంకుస్థాపన
- రూ.20కోట్లతో మద్దూరు మండల కేంద్రంలో బాలికల సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్/ జూనియర్ కాలేజీ శంకుస్థాపన
- రూ.213.2070 కోట్లతో కొడంగల్ నియోజకవర్గంలో హెచ్ఎల్బిఎస్ మరియు ఆర్/ఎఫ్ఎస్ అప్రోచ్ రోడ్ పనులకు శంకుస్థాపన
- రూ.3.99కోట్లతో దుద్యాల్ మండలంలోని హస్నాబాద్ గ్రామ నూతన 33/11 కెబి సబ్‌స్టేషన్‌కు శంకుస్థాపన

రొడ్డు ప్రమాదంలో
ఎస్సైతో సహా ముగ్గురి మృతి..!!

- చెట్టును ఢీకొట్టిన కారు.. అన్నాసాగర్‌కు సమీపంలో ఘటన..

భూత్పూర్,ఫిబ్రవరి 21,ప్రభాతవార్త : రొడ్డు ప్రమాదంలో ఎస్సైతో సహా ముగ్గురు మృతిచెందిన విషాదకర సంఘటన భూత్పూర్ మండలం అన్నాసాగర్‌కు సమీపంలో జాతీయ రహదారి -44పై బుధవారం సాయంత్రం జరిగింది. భూత్పూర్ సీఐ రామకృష్ణ కథనం ప్రకారం కర్నూల్,అనంతపూర్ జిల్లాలకు చెందిన ముగ్గురు హైదరాబాద్ నుంచి కర్నూల్‌కు తిరుగు ప్రయాణంలో ఈ సంఘటన చోటుచేసుకుంది.కర్నూల్ జిల్లా పీపల్లికి పోలీస్ ఎస్సై నంబూరి వెంకటరమణ(55)తో పాటు పవన్‌సాయి(25)లతో కారు డ్రైవర్ చంద్ర హైదరాబాద్ నుంచి మధ్యాహ్నం బయలుదేరి సాయంత్రం భూత్పూర్ మండలం అన్నాసాగర్‌కు సమీపంలో జాతీయ రహదారిపై ఉన్న చెట్టుకు ఢీకొట్టగా ఎస్సైతో సహా ముగ్గురు అక్కడికక్కడే ప్రాణాలు విడిచారు.కారు డ్రైవర్ చంద్ర అతివేగం,నిర్లక్ష్యంతో కారును తోలడం వల్లే కారు చెట్టుకు ఢీకొట్టి పల్టీకొట్టడంతో కారులో డ్రైవర్,ఎస్సై మరో వ్యక్తి పవన్‌సాయి మృతి చెందినట్లు పేర్కొన్నారు. సీఐ రామకృష్ణ పర్యవేక్షణలో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై శ్రీనివాసులు తెలిపారు.

చెట్టుకు ఢీకొట్టి నుజ్జునుజ్జయిన కారు

మృతి చెందిన ఎస్సై నంబూరి వెంకటరమణ, డ్రైవర్ చంద్ర, పవన్‌సాయి

పీయూలో నిరసన..

లా, ఇంజనీరింగ్ కాలేజ్ ఏర్పాటు చేయాలని ర్యాలీ

మహబూబ్‌నగర్ బ్యూరో,ఫిబ్రవరి 21 ప్రభాతవార్త : పాలమూరు యూనివర్సిటిలో లా కళాశాల ఇంజనీరింగ్ కళాశాలల ఏర్పాటు కోసం విద్యార్థి సంఘాల ఐక్య కార్యాచరణలో భాగంగా మూడవ రోజు పిజి కళాశాల నుండి మెయిన్ గేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జెఎసి ఛైర్మన్ బత్తిని రాము మాట్లాడుతూ పాలమూరు విశ్వ విద్యాలయంలో ఇంజనీరింగ్ కళాశాల, లా కళాశాల ఏర్పాటు చేయడం ద్వారా ఎంతో మంది విద్యార్థులకు ఉపయోగ పడుతుందని ఉమ్మడి జిల్లా నుండి అత్యధికంగా లాయర్లు, ఇంజనీర్లు, జడ్జిలను తయారు చేసే దానికోసం యూనివర్సిటీ వేదిక కావాలని అందుకోసం ఈ రెండు కోర్సులను విద్యార్థులకు అందుబాటులో ఉంచాలని ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ, పిడిఎస్‌యు, బిఆర్ఎస్‌వి, స్వెరో స్టూడెంట్ యూనియన్, మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ తదితర విద్యార్థి సంఘాలు, నాయకులు పాల్గొన్నారు.

ర్యాలీ చేపట్టిన విద్యార్థి సంఘాలు

అమ్మగారి అనుమతి కోసం ప్రజల పడిగాపులు..!

సమస్య ఏదైనా ముందుగా అటెండర్‌కు చెప్పాల్సిందే
అనుమతి లేకుండా వెళ్లిన వారు చివాకులు, చిదరింపులు, అవమానాలు భరించాల్సిందే
దళారులను ఆశ్రయిస్తున్న అర్జీదారులు, లబ్ధిదారులు
తహసీల్దార్ తీరుపై మండిపడుతున్న మండల ప్రజలు

పెబ్బేరు ఫిబ్రవరి 21 ప్రభాతవార్త: పెబ్బేరు మండలం లోని వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు పనుల నిమిత్తం తరచుగా తహసీల్దార్ కార్యాలయానికి వస్తువుంటారు. వచ్చిన వారు చేదు అనుభవం చవిచూసిన సంఘటనలు అనేకం. పని నిమిత్తం రెవెన్యూ కార్యాలయానికి వచ్చే అర్జీదారులు, లబ్ధిదా రులు తమ సమ స్యలను అమ్మగారికి (తహసీల్దార్) చెప్పాలంటే ఆమె అనుమతి కోసం బయట గంటల తరబడి ఎదురు చూడాల్సిన పరిస్థితి ఉందనే అరోపణ లున్నాయి. సమస్య ఏదైనా సరే ముందుగా అటెండర్ ద్వారా మోరపెట్టుకోవాలి. అమ్మగారి అనుగ్రహం కోసం ప్రజలు తిండి తిప్పలు మానుకోని కనిపెట్టుకుని ఉండా ల్సిన పరిస్థితి ఉందని పలువురు వాపోతున్నారు. తహసీల్దార్ తీరుతో స్థానిక, కులం, ఆదాయం, భూముల రిజిస్ట్రేషన్ తదితర సమస్యలతో వచ్చే విద్యార్థులు, రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. అనుమతి లేకుండా తన ఛాంబర్‌లోకి వెళ్లిన వారు చివాకులు ఛీదరింపులు, అవమానాలను ప్రజలు చవిచూసిన ఘటనలు చాలా ఉన్నాయి.

అధికారుల నిర్లక్ష్యం..

అధికారుల నిర్లక్ష్యానికి వ్యవస్థలోని అవకతవకలను అనుకూలంగా మలుచుకుంటున్న కొందరు దళారులు పేదల అవసరాలను అవకాశంగా మలిచుకొని దానర్జన దెయంగా చేసుకుంటున్నారు. ఇటువంటి ఘటనలు సమాజంలో పరిపాటిగా మారాయి. కొందరు అధికారుల కుమ్మక్కుతో అటువంటి దందానే పెబ్బేరు తహసీల్దార్ కారాలయంలో రాజ్యమేలుతోంది. ఆధార్ కార్డులో రాష్ట్రాల పేర్లు, జిల్లాల పేర్లు అడ్రస్ మార్పులు చేర్పులు చేసుకోవాలంటే తప్పనిసరిగా స్థానిక ధ్రువపత్రం అవసరమని ఆధార్ నిర్వాహకులు చెప్పడంతో ప్రజలు రెవెన్యూ కార్యాలయం చుట్టూ ప్రదక్షణాలు చేయలేక దళారులను ఆశ్రయిస్తున్నారు. కులం, ఆదాయం, బర్త్, డెత్, షాదీ ముబారక్, కల్యాణలక్ష్మి తదితర పనుల విషయంలో అధికారులు సాకులు చెప్పి కోరిలు పెట్టడంతో రూ.వేలలో దళారులకు డబ్బులు చెల్లించి పనులు చేయించుకోవాల్సిన పరిస్థితి నెలకొందని పలువురు ఆరోపిస్తున్నారు.

సక్రమం ముసుగులో దందా

దరఖాస్తుదారుడు కుల, ఆదాయం, స్థానిక ధ్రువపత్రాలను పొందేందుకు ముందుగా మీ సేవా కేంద్రంలో అప్లై చేసుకున్న తర్వాత దరఖాస్తు పత్రాలతో సంబంధిత అధికారుల సంతకాల కోసం రోజులుగా అనేక అవస్థలు ఎదుర్కొంటున్నారు. రెవెన్యూ కార్యాలయంలో ఇచ్చిన ధ్రువపత్రాలు మాయమై పోయిన సంఘటనలు అనేకం. దరఖాస్తుదారులు ఈ అవస్థలు భరించలేక దళారులను ఆశ్రయిస్తున్నారు. దళారులకు, కొందరు మీ సేవ కేంద్రాల నిర్వాహకులకు అదనంగా డబ్బులు చెల్లిస్తే వారితో కుమ్మక్కైనా కొందరు రెవెన్యూ సిబ్బంది నిమిషాలలో పనులు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కాస్త, పహాణిల కోసం చేయి తడపాల్సిందే పాతకాస్త, పహాణి, ఆర్వోఆర్ ధ్రువపత్రాలు కావాలంటే చెయ్యి తడపాల్సిందే. ఒక్కొక్క ధ్రువ పత్రానికి ఒక్కో రేటు నిర్ణయించి దళారుల ద్వారా దండుకుంటున్నారు. ఔట్ సోర్సింగ్ సిబ్బంది ద్వారా వసూళ్లకు పాటుపడ్డున్నారనే ఆరోపణలు బహిరంగంగా వినిపిస్తున్నాయి. తహసీల్దార్ కారు డ్రైవర్ ఏకంగా రికార్డుల గదిలో తిష్ట వేయడంతో పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. జిల్లా ఉన్నత అధికార యంత్రాంగం ఇప్పటికైనా మేల్కొని ఈ దళారుల ఆగడాలను కట్టడి చేసి చరమగీతం పాడాలని మండల ప్రజలు కోరుతున్నారు.

మా దృష్టికి రాలేదు..

రెవెన్యూ కార్యాలయంలో దళారుల ప్రమేయం ఉందనే విషయం నా దృష్టికి రాలేదు. దరఖాస్తుదారులు దళారులను ఆశ్రహించవద్దు. కార్యాలయంలో దళారుల ప్రమేయం లేకుండా కఠిన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ లక్ష్మీ అన్నారు.

తాహసీల్దార్ అనుమతి కోసం పడిగాపులు కాస్తున్న ప్రజలు

రికార్డుల గదిలో తిష్ట వేసిన తహసీల్దార్ కారు డ్రైవర్

పాలమూరు జిల్లాకు బిజేపితోనే న్యాయం..

- బిజేపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి
- దేవరకద్రలో బస్సు విజయసంకల్ప యాత్ర విజయవంతం
- ప్రశాంత్‌రెడ్డి అధ్వర్యంలో యాత్రకు ఘనస్వాగతం

దేవరకద్ర,ఫిబ్రవరి 21 ప్రభాతవార్త: పాలమూరు జిల్లాకు బిజేపితోనే న్యాయం జరుగుతుందని బిజేపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి అన్నారు.బిజేపి తలపెట్టిన బిజేపి పాలమూరు విజయసంకల్ప బస్సు యాత్ర బుధవారం దేవరకద్రకు చేరుకొంది.ఈ సందర్భంగా స్థానిక కొత్త బస్టాండు కూడలి వద్ద పార్టీ దేవరకద్ర నియోజకవర్గం ఇంచార్జి కొండ ప్రశాంత్‌రెడ్డి అధ్వర్యంలో నిర్వహించిన కార్నర్ సమావేశంలో బిజేపి రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి ప్రసంగించారు.బిజేపి పార్టీ ప్రతి పేద ప్రజానీకానికి రేషన్ బియ్యం,రైతులకు పెట్టుబడి నిధులు,మహిళలకు గ్యాస్ కనెక్షన్ ఇస్తుంద న్నారు.500 ఏళ్ళ నాటి హిందువుల అకాంక్ష నెరవేర్చి అయోధ్యలో రామ మందిరం కట్టిన మహానాయకుడు మోడి అని అన్నారు.అందుకే అన్ని వర్గాల ప్రజలు మరోసారి మోడి ప్రధాని కావాలని కోరుకుంటున్నారన్నారు. తెలంగాణలో బీఆర్ఎస్,కాంగ్రేస్‌లకు ఓట్లు వేస్తే మీ ఓటు వృధా అయినట్లేనన్నారు.బీఆర్ఎస్ పార్టీ ఓ మునిగిపోతున్న నావ అని, కాంగ్రేస్ మోసాల పుట్ట అని అన్నారు.ఇప్పుడు మన ముందున్న ఏకైక నిజమైన పార్టీ బిజేపి అని అన్నారు.వికారాబాద్-కృష్ణా రైల్లే లైన్ తెచ్చింది మోడి అని అన్నారు.పాలమూరు యూనివర్సిటికి 100 కోట్లు ఇచ్చింది,జాతీయ రహదారులు వేయించింది మోడినే అని అన్నారు.ప్రజలు బాగా ఆలోచించి వచ్చే ఎన్నికల్లో ఓట్లు వేయాలని కిషన్‌రెడ్డి కోరారు.

తెలంగాణలో 17 స్థానాలు గెలుస్తాం:డికే అరుణ

వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో 17 స్థానాలు గెలుస్తామని బిజేపి జాతీయ ఉపాధ్యక్షురాలు ధీమా వ్యక్తపరిచారు.అందులో మహబూబ్‌నగర్‌కూడ ఉందన్నారు.దేవరకద్రలో బుధవారం బిజేపి తలపెట్టిన బిజేపి పాలమూరు విజయసంకల్ప బస్సు యాత్రను ఉద్దేశించి ఆమె ప్రసంగించారు.అబ్‌కి బార్ మోడి సర్కార్ అని ఆమె అన్నారు.మరోసారి మోడిని గెలిపించడమే విజయసంకల్ప యా త్ర ముఖ్యలక్ష్యమన్నారు.తెలంగాణ ప్రజలు కూడ మోడిని గెలిపించుకొంటామని చెబుతున్నారన్నారు.ఉగ్రవాదులను తిప్పికొట్టిన ఘనత మొడీదేనన్నారు.పుల్వామా దాడిలో మన సైనికులను పొట్టన బెట్టుకొన్న వారిని వారి దేశానికి వెళ్ళి మట్టుబెట్టించిన ధైర్యశాలి ప్రధాని మోడినన్నారు.రైతుల సంక్షేమం కోసం అనేక సంస్కరణలు చేసిన వ్యక్తి మోడి అన్నారు.దేశం మరింత అభివృద్ధి చెందాలంటే మరోసారి మోడిని గెలిపించుకోవాలన్నారు.అలాగే మాజీ యంపీ జితేందర్‌రెడ్డి,పార్టీ సీనియర్ నాయకుడు శాంతికుమార్,మహబూబ్‌నగర్ పార్లమెంట్ ఇంచార్జి డోకూర్ పవన్‌కుమార్‌రెడ్డి,పార్టీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి,దేవరకద్ర నియోజ కవర్గం పార్టీ ఇంచార్జి కొండ ప్రశాంత్‌రెడ్డిలు ప్రసంగించారు.ఈ కార్యక్రమం లో పార్టీ జిల్లా,ఆయా మండలాల పార్టీ నాయకుల,కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

విజయసంకల్ప యాత్రకు ఘనస్వాగతం

దేవరకద్రలో బుదవారం బిజేపి తలపెట్టిన బిజేపి పాలమూరు విజయసంకల్ప బస్సు యాత్రకు ఘన స్వాగతం లబించింది.పార్టీ దేవరకద్ర నియోజకవర్గం ఇంచార్జి కొండ ప్రశాంత్‌రెడ్డి అధ్వర్యంలో వచ్చిన ఆహుతులకు స్వాగతం పలికి సన్మానించారు.పెద్ద ఎత్తున బైక్ ర్యాలి నిర్వహించారు.ఈ సందర్భంగా కొండ ప్రశాంత్‌రెడ్డిని కూడ బిజేపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి పూలమాల వేసి సన్మానించారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా,ఆయా మండలాల పార్టీ నాయకుల,కార్యకర్తలు తదితరులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

దేవరకద్రలో ప్రసంగిస్తున్న కిషన్‌రెడ్డి

హాజరైన పార్టీ నాయకులు,కార్యకర్తలు

శ్రీరామ ఇండస్ట్రీస్‌ని ప్రారంభించిన ఎమ్మెల్యే

గద్వాల ప్రతినిధి ఫిబ్రవరి 21 ప్రభాతవార్త: గద్వాల్ జిల్లా కేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ సమీపంలోని నూతన శ్రీరామ ఇండస్ట్రీస్‌ని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి బుధవారం ప్రారంభించారు. యాజమాన్యం దేవేందర్ రెడ్డి మిత్ర బృందం ఎమ్మెల్యేకి శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా సత్కరించారు. గద్వాల నియోజకవర్గంలో యువత అన్ని రంగాలలో రాణించాలన్నారు. యువత స్వయం ఉపాధితో ఎదగాలని, ఇలాంటి ఇండస్ట్రీలు భవిష్యత్తులో మరికొన్ని రావాలన్నారు. వివిధ రంగాలలో యువత చిన్న చిన్న పరిశ్రమలు ఏర్పాటు చేసుకుని ఆర్థికంగా ఎదగాలని అన్నారు. యువత ఎదిగినప్పుడే గద్వాల నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబు రామన్ గౌడ్, ఎంపీపీలు విజయ్, రాజారెడ్డి, జడ్పిటిసి ప్రభాకర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పటేల్ ప్రభాకర్‌రెడ్డి, సత్యరెడ్డి, విక్రమ్ సింహారెడ్డి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయం

-కౌకుంట్లలో సిసి రోడ్లనిర్మాణానికి భూమిపూజ చేసిన ఎమ్మెల్యే

దేవరకద్ర,ఫిబ్రవరి 21,ప్రభాతవార్త: ప్రజా సంక్షేమమే కాంగ్రేస్ ప్రభుత్వ ప్రధానధ్యేయమని దేవరకద్ర ఎమ్మెల్యే జి.మదుసూధన్‌రెడ్డి అన్నారు.కౌకుంట్ల మండల కేంద్రంలో బుదవారం సిసి రోడ్లనిర్మాణానికి ఎమ్మెల్యే భూమిపూజ చేశారు.ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే ప్రసంగించారు. బడుగు బలహీనవర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం పాటుపడుతుందన్నారు.గ్రామాభివృద్ధికి అందరూ కృషి చేయాలన్నారు. అలాగే గ్రామంలో జరిగిన బీరప్ప ఉత్సవాలలో కూడ ఎమ్మెల్యే పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు గ్రామస్థులు ఘనంగా స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఆర్గనైజింగ్ కార్యదర్శి అరవింద్‌కుమార్‌రెడ్డి,జడ్పీటీసి అన్నపూర్ణ,వైస్ యంపీపీ తుమ్మల సుజాత శేఖర్‌రెడ్డి,సర్పంచ్ స్వప్నకిషన్‌రావు,పార్టీ మండల అధ్యక్షుడు రాఘవేందర్‌రెడ్డి,ఉపసర్పంచ్ నీలి నరసింహ్ములు,అంజనేయులులతో పాటు పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

జిల్లా స్థాయి ఆన్‌లైన్ పరీక్షల్లో ప్రతిభ చాటిన విద్యార్థి

వీపనగండ్ల ఫిబ్రవరి 21 ప్రభాతవార్త: జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా స్థాయిలో ఆన్‌లైన్ పరీక్ష విధానాన్ని బుధవారం నాడు జెడ్పిబాయ్స్ హై స్కూల్ వనపర్తి పాఠశాలలో నిర్వహించినట్లు వీపనగండ్ల జడ్పీ హెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఈ ఆన్‌లైన్ పరీక్షల్లో వీపనగండ్ల విద్యార్థి గౌతమ్ చక్రి మూడవ స్థానంలో నిలవడం జరిగిందని ఆయన తెలిపారు.ఈవిద్యార్థి మండలం నుంచి రాష్ట్ర స్థాయికి ఎంపికకావడం జరిగిందని తెలిపారు.ఇతనితోపాటు ఫస్ట్ సెకండ్ మరో ఇద్దరు ఎంపిక కావడం జరిగిందని మీరు ముగ్గురు కూడా ఎంపికైనట్లు తెలిపారు. అయితే ఈ పరీక్షల్లో 32 మంది జిల్లా ఆయా పాఠశాలలో నుండి పాల్గొనడం జరిగిందని ఆయన తెలిపారు. పరీక్ష తారాబాబు జిహెచ్‌యం ఆమె సమక్షంలో ఫిజికల్ సైన్స్ పురం బయోసైన్స్ ఆధ్వర్యంలో ఈ ఆన్‌లైన్ పరీక్షా పద్దతిని నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అప్రిసియేషన్ సర్టిఫికెట్లు అందజేయడం జరిగిందని ఆయన తెలిపారు.

షాట్ సర్క్యూట్‌తో కాలి బూడిదైనా వస్త్ర దుకాణం

సంఘటన స్థలాన్ని పరిశీలించిన మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు

గద్వాల ప్రతినిధి ఫిబ్రవరి 21 ప్రభాతవార్త: గద్వాల పట్టణంలోని చిన్న అగ్రహారం దగ్గర ఓ ఇంటిలో బట్టల షాపులో షాట్ సర్క్యూట్‌తో పూర్తిగా దగ్ధమైంది. రూ.2 లక్షల నగదు, 70 లక్షల వరకు దుస్తులు అగ్నికి అహుతి మొత్తం కాలిపోవడం జరిగింది. విషయం తెలిసిన వెంటనే మున్సిపల్ చైర్మన్ బియస్ కేశవ్, మున్సిపల్ కౌన్సిలర్లు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించి బట్టల షాపు యజమాని చంద్రబాబు ని పరామర్శించారు. షార్ట్ సర్క్యూట్‌కి గల కారణాలను చైర్మన్ కేశవ్ అడిగి తెలుసుకోవడం జరిగింది. చైర్మన్ వెంట కౌన్సిలర్స్ శ్రీను, పూడూరు కృష్ణ, శ్రీమన్నారాయణ, నరహరి గౌడ్, మహేశ్ కుమార్, బండలపాండు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు రంజిత్‌కుమార్, నాగులుయాదవ్, నెమలికంటి రామాంజనేయులు, బంగి సుదర్శన్, జనార్దన్ రెడ్డి, భాను ప్రకాశ్ రెడ్డి, నర్సింహులు, అన్వర్, గోనెగండ్ల, జగదీశ్, వడ్డే కృష్ణ, వీరేశ్ తదితరులు పాల్గొన్నారు.

విజయసంకల్ప యాత్రను జయప్రదం చేద్దాం

బిజెపి జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షులు రామచంద్రరెడ్డి

గద్వాల ప్రతినిధి ఫిబ్రవరి 21 ప్రభాతవార్త: జోగులాంబ గద్వాల జిల్లా భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో విజయ సంకల్ప యాత్ర సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా బిజెపి జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షులు రామచంద్రరెడ్డి విచ్చేసి మాట్లాడుతూ ఈ నెల 25 ఆదివారం ఉదయం 8 గంటలకు మన జిల్లా లోకు బస్సు యాత్ర ప్రారంభం అవుతుందని అన్నారు. ఈ యాత్ర ఎర్రబల్లి చౌరస్తా లో రోడ్డు షో, ఉండవెల్లి రోడ్డు షో, అలంపూర్ జోగులాంబ అమ్మవారు దర్శనం వీధి సమావేశం, శాంతినగర్ లో బహిరంగ సభ, అయిజ పాత బస్టాండు లో రోడ్డు షో, మల్దకల్ రోడ్డు షో, గద్వాల్ పాత బస్టాండ్‌లో బహిరంగ సభ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జోగులాంబ గద్వాల జిల్లా ప్రధాన కార్యదర్శిడీకే స్నిగ్ధరెడ్డి, అసెంబ్లీ కన్వీనర్స్,రామాంజనేయులు, మెడికల్ తిరుమల్‌రెడ్డి, జిల్లా కోశాధికారి త్యాగరాజు, ఓబీసీ జిల్లా అధ్యక్షులు దేవదాసు, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్ రెడ్డి, గద్వాల పట్టణ అధ్యక్షులు బండ వెంకటరాములు, మల్దకల్ మండల అధ్యక్షులు పాలయి రాముడు, అయిజ పట్టణం అధ్యక్షులు నరసింహ్మయ్య శెట్టి, మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆసిఫ్, గట్టు మధుసూదన్ రావు, అనిల్, వీరేష్ రెడ్డి, బాలేశ్వర్ రెడ్డి, మహేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వయం స్వపరిపాలన దినోత్సవం

నారాయణపేట ప్రతినిధి,ఫిబ్రవరి 21 ప్రభాతవార్త : మండల పరిషత్ పాఠశాల, చాకలిగేరిలో ఘనంగా స్వయం స్వపరిపాలన దినోత్సవం జరుపుకోవడం జరిగిందని పాఠశాల ఉపాధ్యాయులు డిజి హైమావతి, సునంద తెలిపారు. విద్యార్థులు టీచర్లుగా మారి తరగతిలో వివిధ సబ్జెక్టులను బోధించారు. విద్యార్థుల లో శక్తి సామర్థ్యాలను, ఉపన్యాస నైపుణ్యాలను పెంపొందించుటకు ఈ స్వయం స్వపరిపాలన దినం బాగా దోహదపడుతుంది. పాఠశాలలో పరిపాలనా పరంగా వివిధ స్థాయిలలో, హోదాలలో బాధ్యతలు ఏ విధంగా ఉంటాయో తెలుసుకునే అవకాశం విద్యార్థులకు లభిస్తుందని ముఖ్య అతిథిగా హాజరైన జిహెచ్ఎం అనిల్‌గౌడ్ అన్నారు. ఒకరోజు పాఠశాల ప్రధానో పాధ్యాయులుగా దీక్ష, కలెక్టర్‌గా నరసింహ, డీఈఓగా మహానంద్, ఉపాధ్యాయులుగా ఆకాష్, గోపాల్, మహేష్, రిషిక, రమేష్, రాఘవ, మాధురి, మహేశ్వరిగా పని చేశారు.

గజవాహనంపై వెంకటేశ్వరస్వామివారి దర్శనం..

మన్యంకొండలో గజవాహనసేవ నిర్వహిస్తున్న అర్చకులు,గజవాహనంపై వెంకటేశ్వరస్వామివారు

దేవరకద్ర,ఫిబ్రవరి 21 ప్రభాతవార్త: జిల్లాలోని పేరెన్నికగన్న మన్యంకొండ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం రాత్రి స్వామివారి గజవాహనసేవను అంగరంగా వైభవంగా నిర్వహించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రతి రోజు రాత్రి స్వామివారి వివిధ సేవలను నిర్వహిస్తారు. అందులో భాగంగానే స్వామివారి బ్రహ్మోత్సవాల 3వ రోజు ఈ విధంగా గజవాహనసేవ పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానం గర్భగుడి నుండి దేవస్థానం ముందున్న మండపం వరకు ఈ సేవ నిర్వహించారు. పురోహితుల వేదమంత్రాలు,భక్తుల హరినామశ్చరణ, కాగడాల వెలుతురులో స్వామివారి సేవ ముందుకు కదిలింది. ఈ సేవను చూసి భక్తులు భక్తిపారవశ్యంతో పులకరించిపోయారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు,తదితర పూజలను నిర్వహించారు. అనంతరం స్వామి వారిని మళ్ళి గర్భగుడిలోకి తీసుకెళ్ళారు. అక్కడ వివిద పూజలను నిర్వహించారు. ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు నిర్వహించారు.ఈ సందర్భంగా స్వామివారి ఉత్సవాలను పురస్కరించుకొని వివిధ ప్రాంతాలనుండి భక్తులు మన్యంకొండకు రావడం ప్రారంభమైంది. స్వామివారి దర్శనానికి వచ్చిన భక్తులు దాసంగాలతో స్వామివారికి నైవేద్యాలు సమర్పించారు. తలనీలాలు సమర్పించి తమ మొక్కులు తీర్చుకొన్నారు.

అలంకరణలో దర్శనమిచ్చిన స్వామివారు..

మన్యంకొండలో బ్రహ్మోత్సవాల గజవాహనసేవ సందర్భంగా స్వామివారు గజవాహనంపై ఊరేగుతూ స్వార్ణాభరణ అలంకరణలో భక్తకోటికి దర్శనమిచ్చారు.రకరకాల పూలు,బంగారు ఆభరణాలతో స్వామివారిని అలంకరించారు.ఈసందర్భంగా జిల్లా నలుమూలల నుండి భక్తులు మన్యంకొండకు అధికసంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మెన్ అళహరి మధుసూధన్‌కుమార్, అళహరి రామకృష్ణ,ఈఓశ్రీనివాసరాజు,ప్రధాన పూజారులు రాజేశ్,నరసింహ్మయ్య,పాలకమండలి సభ్యులు,పర్యవేక్షకుడు నిత్యా నందచారి,సిబ్బంది సుదర్శన్,నారాయణరెడ్డి,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

బిసిలుగా పుట్టడమే పాపమా..!

రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్నా బిసి సంఘాల నాయకులు

జడ్చర్ల,ఫిబ్రవరి 21 ప్రభాతవార్త : బిసిలుగా పుట్టడమే వాళ్లు చేసుకున్న పాపామా అని, కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపిల బాధ్యతలను భుజాలపై మోసిప, బండారి శాంతికుమార్, బెక్కం జనార్దన్, సంజీవ్ ముదిరాజ్‌లకు వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో ఆయా పార్టీలు పార్లమెంట్ సీటును కేటాయించాలని బిసి నాయకులు డిమాండ్ చేశారు. అన్ని రాజకీయ పార్టీలు మహబూబ్‌నగర్ పార్లమెంట్ సీటును బిసిలకే కేటాయించాలన్న అంశంపై బిసి సేన ఆధ్వర్యంలో జడ్చర్ల పట్టణంలోని చంద్ర ఫంక్షన్ హాల్‌లో బిసి సేన రాష్ట్ర అధ్యక్షులు బూరుగుపల్లి కృష్ణ యాదవ్ అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో రిటైర్మెంట్ ఉద్యోగుల సంఘం నియోజకవర్గ అధ్యక్షులు ప్రకాష్ యాదవ్, రైతురాజ్యం పార్టీ రాష్ట్ర మాజీ అధ్యక్షులు ఎంబి బాలకృష్ణ, ముడా మాజీ డైరెక్టర్ బాద్మి రవిశంకర్, ఫకీర్ హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు జహంగీర్‌పాషా, మార్కెట్ కమిటి మాజీ డైరెక్టర్ మచ్చల శ్రీనివాస్‌యాదవ్, పెద్ది వెంటేష్, ప్రకాష్‌చారి మాట్లాడారు అన్ని రాజకీయ పార్టీల జెండాలు మోసే కూలీలుగానే వాడుకుంటూ రాజకీయంగా ఎదగకుండా అణచివేస్తూ వార్డు మెంబర్ నుండి పార్లమెంట్ స్థాయి వరకు,రాజ్యాధికారంలో బిసిలకు రావాల్సిన వాటా ఇవ్వకుండా అగ్రకుల పార్టీలు కుట్ర చేస్తున్నాయని మండిపడ్డారు. నవంబర్‌లో జరిగిన అణచివేస్తూ వార్డు మెంబర్ నుండి పార్లమెంటు స్థాయి వరకు రాజ్యాధికారంలో బిసిలకు రావాల్సిన వాటా ఇవ్వకుండా అగ్రకుల పార్టీలు కుట్ర చేస్తున్నాయని మండిపడ్డారు. నవంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో అన్ని రాజకీయ పార్టీలు బిసి జపం చేశాయి. కాని జనాభా దామాషా నిష్పత్తి అయిన బిసిలకు అసెంబ్లీ సీట్లు కేటాయించకుండా రాజకీయంగా అణిచివేశాయని అన్నారు. ఉద్యమ సమయంలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా బిఆర్ఎస్ పార్టీ ఉనికిని కాపాడటానికి తనసొంత ఆస్తులను అమ్మి ఖర్చు పెట్టిన బెక్కం జనార్దన్, చాలా ఏళ్లనుండి, మహబూబ్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఉనికిని కాపాడుతున్న సంజీవ్ ముదిరాజ్‌కు అసెంబ్లీ సీటు కేటాయించకుండా అవమానపరిచాయని ఆవేదన వ్యక్తం చేశారు. పదిహేను సంవత్సరాలుగా మహబూబ్‌నగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో తనసొంత ఖర్చులతో పార్టీ కార్యక్రమాలను మరోవైపు సేవా కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తున్న బండారి శాంతికుమార్‌కు 2019లో జరిగిన మహబూబ్‌నగర్ పార్లమెంట్ ఎన్నికలలో బిజెపి పార్టీ ఎన్నికలకు ముందు వలస వచ్చిన అగ్రకుల నాయకులకు పార్లమెంట్ సీటు కేటాయించి తీరని అన్యాయం చేశారని గుర్తు చేశారు. కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెన్నయ్య, ఫకీర్ హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఫకీర్ జహంగీర్‌నాషా, నాయి బ్రాహ్మణ సంఘం జడ్చర్ల పట్టణ అధ్యక్షులు నిరంజన్, గంగాపూర్ ఆంజనేయులు, బుద్ధ సముద్రం శంకర్, వీరేష్, బొల్లెమోని నిరంజన్, గొడుగు నర్సిములు, సురభి విజయ్‌కుమార్, గోపాల్, మాచారం శ్రీనివాస్,వెంకటేష్‌గౌడ్, మల్లేష్, లింగంపేట శేఖర్, రామస్వామి తదతరులు పాల్గొన్నారు.

ఇల్లు కాలిపోయిన కుటుంబానికి ఎమ్మెల్యే జిఎంఆర్ సాయం

ప్రభుత్వ పరంగా అన్ని విధాలా ఆదుకుంటా.. బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే భరోసా..

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం చేస్తున్న ఎమ్మెల్యే జిఎంఆర్

కొత్తకోట ఫిబ్రవరి 21 ప్రభాతవార్త: కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రం 5వ వార్డులో ఇటీవల గట్టు యాదవ్ నివాసంలో ప్రమాదవశాత్తు గ్యాస్ సిలిండర్ పేలి, వారి నివాసం మొత్తం అగ్గికి ఆహుతై పూర్తిగా నిరాశ్రయులయ్యారు. కట్టుకున్న బట్టల కానుంచి వండుకునే సామగ్రి వరకు పూర్తిగా దగ్ధమయ్యాయి. అసలే జీవితంలో ఇలాంటి దుర్ఘటన జరగడం పట్ల పలువురు సాయం చేయడానికి ముందుకు వస్తున్నారు. ఈ విషయం తెలిసిన వెంటనే దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి సంఘటన స్థలాన్ని అధికారులతో కలిసి పరిశీలించారు. ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. తక్షణ సాయం కింద గట్టు యాదవ్ కుటుంబానికి 50 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేసి, వారికి ప్రభుత్వం తరపున ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని హామి ఇచ్చారు. అదే విధంగా ప్రభుత్వ పరంగా ఏమైనా సాయం వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని తహసీల్దార్‌కు ఆదేశించారు. అదే విధంగా కొత్తకోట మండలం పామపురం గ్రామంలో పెద్దలు గౌని గంగిరెడ్డి, మంగళవారం అనారోగ్యంతో మృతి చెందడంతో వారి నివాసానికి చేరుకుని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఎస్సి సెల్ రాష్ట్ర ఉపాధ్యాక్షులు పల్లెపాగు ప్రశాంత్, అమర్‌రెడ్డి, కాంగ్రెస్ జిల్లా కార్యదర్శులు బోయజ్, కృష్ణారెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బిచుపల్లి యాదవ్, మండల ప్రధానకార్యదర్శి ఎల్లంపల్లి నరేందర్‌రెడ్డి, మాజీ జడ్పిటిసి లు బాబు, రావుల జితేందర్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యులు జేఎమ్ మిషేక్, మాజీ కోఆప్షన్ లతీఫ్,కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు మెస్త్రి శ్రీను, నవీన్, అంజన్న యాదవ్, డబ్బా సలీం, గుండు రాములు, మోహన్‌రెడ్డి, సంద వెంకటేశ్, సాయిలు యాదవ్, మహేశ్వర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

లెనిన్ జీవిత చరిత్ర ప్రపంచ కార్మిక వర్గానికి దిక్సూచి లాంటిది..

సిపిఎం మండల కార్యదర్శి డి.బాల్‌రెడ్డి

లెనిన్ రచన పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న సిపిఎం నాయకులు

వీపనగండ్ల ఫిబ్రవరి 21 ప్రభాతవార్త: లెనిన్ జీవిత చరిత్ర ప్రపంచ కార్మిక వర్గానికి ఒక దిక్సూచి లాంటిదని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బాల్‌రెడ్డి అన్నారు. రెడ్ బుక్కు డే సందర్భంగా బుధవారం నాడు సిపిఎం వీపనగండ్ల గ్రామ కమిటీ ఆధ్వర్యంలో లెనిన్ జీవితచరిత్ర పుస్తకాలను పార్టీ మండల కార్యాలయంలో ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా లెనిన్ రచన పుస్తకాల కోసం వెతుకులాట ప్రారంభమైంది. కారణం నేటి ప్రపంచానికి ఆ ఆ పుస్తకాలు నేడు అవసరమన్నారు. పెట్టుబడిదారు వ్యవస్థ ఏ సమస్యలను పరిష్కరించలేని నిర్జీవ స్థితికి జారుతూ ఉంటే, ప్రత్యామ్నాయం కోసం వెతుకులాట అనివార్యంగా మార్క్స్ రచించిన పెట్టుబడి గ్రంథాలను చదవడం ప్రపంచ వ్యాప్తంగా ప్రారంభమైంది అన్నారు. కమ్యూనిస్టుల నాయకత్వంలో గతంలో రష్యా, తూర్పు యూరప్ దేశాలలో, నేడు చైనా, వియత్నం, క్యూబా, ఉత్తరకోరియా, లావోస్ ఉంటే సోషలిస్టు దేశాలలో సంక్షోభ రహిత ఆర్థిక అభివృద్ధి కనబడుతుంది. అందువల్లనే పెట్టుబడిదారి పాలకులు, వారి పార్టీలు ఎన్నికల చుట్టూ, సంక్షేమ పథకాలు చుట్టూ పరిభరణించేటట్లు ప్రజల్ని తిప్పుతున్నారు. ఇప్పుడు బంతి కమ్యూనిస్టులు, వామపక్షాలు, ప్రగతిశీల, ప్రజాతంత్ర శక్తులు పార్టీలో కోర్టులో పడింది. ఈ సంక్షోబాలను పరిస్థితులను ఉపయోగించుకుని ప్రపంచవ్యాప్తంగా కార్మిక వరకు విప్లవాదం జయప్రదం చేసిన, లెనిన్ విప్లవోద్యమ చరిత్రను అధ్యయనం చేయాలని వారన్నారు. ఈ సమావేశంలో సిపిఎం మండల నాయకులు సిహెచ్ వెంకటయ్య, ఆశన్న, ఈశ్వర్, నాయకులు వెంకటేశ్వర్ గౌడ్, బత్తుల రాముడు, నాగేశ్, ప్రవీణ్ గౌడ్, రామన్ గౌడ్, తిరుపతయ్య, రామకృష్ణ, శ్రీనివాసులు, నవీన్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

కులగణన తీర్మాణాన్ని తెలంగాణ అసెంబ్లీ .. ఏకగ్రీవంగా ఆమోదించడం చారిత్రాత్మక నిర్ణయం

బిసి ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్ ముదిరాజ్

బిసి ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్ ముదిరాజ్

నారాయణపేట ప్రతినిధి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త : బిసి కులగణన నిర్ణయం చారిత్రాత్మక నిర్ణయం అని కులగణన తీర్మాణాన్ని తెలంగాణ అసెంబ్లీ ఏకగ్రీవంగా ఆమోదించడం పట్ల హర్షం వ్యక్త చేస్తూ బిసి ఐక్య వేదిక నారాయణపేట జిల్లా అధ్యక్షులు రాజశేఖర్ ముదిరాజ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ బిసి కులగణన చేయడం వల్ల బిసిల సామాజిక స్థితిగతులు, ఆర్థిక పరిస్థితులు తెలుసుకోవచ్చని రాష్ట్రప్రభుత్వాలు, రాష్ట్ర ప్రభుత్వాలు బిసిల రిజర్వేషన్లు పెంచినప్పుడల్లా బిసిల జనాభా లెక్కలు లేనందున న్యాయస్థానాలు రిజర్వేషన్లు కొట్టివేస్తున్నాయని అన్నారు. జనగణన వల్ల స్థానిక సంస్థల్లో చట్ట సభలో బిసిల వాటా ఎంత ఉందా లో తెలుస్తుందని, విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్ల పెంపునకు జనగణన ఉపయోగపడుతుందని ఆయన ఈ సందర్భంగా అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అసెంబ్లీలో కులగణనపై బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రవేశపెట్టిన తీర్మాణాన్ని సభ ఆమోదించడం పట్ల బిసి ఐక్య వేదిక పక్షాన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు మంత్రులు, స్థానిక ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి, బిసి సంక్షేమ శాఖమంత్రి పొన్నం ప్రభాకర్‌కు, బిసి సంక్షేమశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ బుర్రం వెంకటేశంకు, క్యాబినెట్ మంత్రులకు, కుల గణనపై చర్చలో పాల్గొన్న ఎమ్మెల్యేకు ఆమోదానికి మద్దతు తెలిపిన బిఆర్ఎస్, సిపిఐ, ఎంఐఎం, పార్టీలకు, బిసి ఐక్యవేదిక నారాయణపేట జిల్లా అధ్యక్షులు రాజశేఖర్ ధన్యవాదాలు తెలిపారు.

అభయ హస్తం డబ్బులు తిరిగి వాపస్ ఇవ్వాలి..

ఆవాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎండి జబ్బార్

సమావేశంలో మాట్లాడుతున్న జబ్బార్

కొత్తకోట,ఫిబ్రవరి 21,ప్రభాత వార్త : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అభయహస్తం డబ్బులు తిరిగి ఇవ్వాలని ఆవాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎండి జబ్బార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం (ఆర్పి) మెట్మా రిసోర్సెస్ వర్కర్స్ తో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐకెసి సంఘాల ద్వారా గత కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి హాయంలో 60 సంవత్సరాలు పైబడి నా మహిళల దగ్గర అభయహస్తం పెన్షన్ 360 రూపాయలు చొప్పున ప్రభుత్వం జమ చేసుకోవడం జరిగిందని తెలిపారు.అట్టి డబ్బులు తిరిగి వాపస్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గత టిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాల పాటుకాలయాపన చేస్తూ అసెంబ్లీలో కెసిఆర్ అభయహస్తం డబ్బులను మహిళలకు ఇస్తామని హామీ ఇచ్చారని ఒక్క రూపాయి కూడా అమలు చేయలేదని గుర్తు చేశారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభయహస్తం డబ్బులను మహిళలకు వాపస్ ఇవ్వాలని కోరారు.అదేవిధంగా గత సంవత్సరం ఆర్పిలకు 6000 రూపాయలు వేతనం ఇస్తామని జీవోలు విడుదల చేసిన కెసిఆర్ వేతనాలు మంజూరు చేయలేదని పెండింగ్లో ఉన్న వేతనాలను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అర్పిల ద్వారా ప్రభుత్వ పనులు చేయించుకుంటు శ్రమదోపిడికి గురి చేస్తున్నారని కనీస వేతనం నెలకి 26,000 ఇవ్వాలని ఉద్యోగ భద్రత కల్పించి ఇన్సూరెన్స్ ఐదు లక్షలు పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ సమావేశంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్,ఆర్పీలు లావణ్య,సౌజన్య,పద్మ,అంజుమ్ బేగం,యాస్మిన్ బేగం,సుజాత,స్వప్న తదితరులు పాల్గొన్నారు.

- మన్యంకొండలో వైభవంగా స్వామివారి గజవాహనసేవ -అలంకరణలో భక్తులకు స్వామివారి దర్శనం

మన్యంకొండకు రావడం ప్రారంభమైంది. స్వామివారి దర్శనానికి వచ్చిన భక్తులు దాసంగాలతో స్వామివారికి నైవేద్యాలు సమర్పించారు. తలనీలాలు సమర్పించి తమ మొక్కులు తీర్చుకొన్నారు.

అలంకరణలో దర్శనమిచ్చిన స్వామివారు..

మన్యంకొండలో బ్రహ్మోత్సవాల గజవాహనసేవ సందర్భంగా స్వామివారు గజవాహనంపై ఊరేగుతూ స్వార్ణాభరణ అలంకరణలో భక్తకోటికి దర్శనమిచ్చారు.రకరకాల పూలు,బంగారు ఆభరణాలతో స్వామివారిని అలంకరించారు.ఈసందర్భంగా జిల్లా నలుమూలల నుండి భక్తులు మన్యంకొండకు అధికసంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మెన్ అళహరి మధుసూధన్‌కుమార్, అళహరి రామకృష్ణ,ఈఓశ్రీనివాసరాజు,ప్రధాన పూజారులు రాజేశ్,నరసింహ్మయ్య,పాలకమండలి సభ్యులు,పర్యవేక్షకుడు నిత్యా నందచారి,సిబ్బంది సుదర్శన్,నారాయణరెడ్డి,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

బిసి అభ్యర్థులకు ఎంపి టికెట్ కేటాయించాలి రౌండ్ టేబుల్ సమావేశంలో బిసి నాయకుల డిమాండ్

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా బిఆర్ఎస్ పార్టీ ఉనికిని కాపాడటానికి తనసొంత ఆస్తులను అమ్మి ఖర్చు పెట్టిన బెక్కం జన

తిరుపతి దేవస్థానంలో అఖండ భజన కీర్తన

వీపనగండ్ల,ఫిబ్రవరి 21,ప్రభాతవార్త: వీపనగండ్ల మండల కేంద్రానికి చెందిన చెన్నకేశవ భజన మండలి భక్త బృందం వారు బుధవారం నాడు తిరుపతి దేవస్థానంలో భజన సంకీర్తనలు ఆలపించి అక్కడికి హాజరైన టువంటి భక్తులను మైమరిపించారు. వీరికి ప్రతి సంవత్సరం తిరుమల తిరుపతి దేవస్థానం లో భజన సంకీర్తనలు పాడడం కోసం అక్కడి నుంచి ఆహ్వానం అందినట్లు భక్త బృందం వారు నక్క నరసింహ రామచంద్రారెడ్డి జగదీశ్వర్ రెడ్డి కొట్ర శ్రీకాంత్ తెలిపారు. వారి ఆహ్వానం మేరకు తిరుపతికి వెళ్లి దేవస్థానం సన్నిధిలో అఖండ భజన కీర్తనలో పాల్గొని భజన సంకీ ర్తనలు ఆలపించడం జరిగిందని వారు తెలిపారు. అనంతరం దేవస్థానం వారు మండలి సభ్యులకు సన్మానం చేసి ఉచిత దైవదర్శనం కల్పించడం జరి గిందని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో భజన మండలి సభ్యులు సుధాకర్ రెడ్డి నారాయణరెడ్డి వెంకటయ్య కురుమయ్య జగదీశ్వర్ రెడ్డి హనుమంతు రెడ్డి శ్రీధర్ రాముడు రెడ్డి వెంకట్ తదితరులు పాల్గొన్నట్లు వారు తెలిపారు.

పశువైద్య సేవలపై ఆరా...

మొబైల్ వాహనాన్ని తనిఖీ చేస్తున్న రాష్ట్ర 1962 ప్రాజెక్టు మేనేజర్ డాక్టర్ బాగీష్ మిశ్రా

వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి21, ప్రభాతవార్త: గ్రామాల్లో పశువుల సంరక్షణకు ఏర్పాటు చేసిన మొబైల్ వాహనాన్ని బుధవారం జిల్లా కేంద్రంలో తనిఖీ చేశారు. 1962 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా పట్టణ, గ్రామీణ ప్రాంతాల మూగ జీవాలకు ఆరోగ్య సేవలను అందిస్తున్నాయి. ఈ క్రమంలో రాష్ట్ర 1962 ప్రాజెక్టు మేనేజర్ డాక్టర్ బాగీష్ మిశ్రా ఈ సందర్భంగా టోల్ ఫ్రీ ద్వారా అందుతున్న సేవలను, వాహన నిర్వహణ తీరును పరిశీలించి సిబ్బందికి సలహాలు, సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో ఆర్డినేటర్ ఉదయ్, సిబ్బంది రాము, చెన్నయ్య, జానీ తదితరులు పాల్గొన్నారు.

భక్తుల దాహార్తి తీర్చిన ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు

-ఆలయంలో ఏర్పాటు చేసిన వాటర్ ట్యాంక్ ప్రారంభం

వాటర్ ట్యాంక్‌ను ప్రారంభిస్తున్న దృశ్యం

వెల్దండ, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త: వెల్దండ మండల కేంద్రంలోని వీరభ్రహ్మేంద్రస్వామి దేవాలయ ప్రాంగణంలో ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ రూ.1లక్ష వ్యయంతో భక్తుల దాహార్తిని తీర్చడానికి మంచినీటి ట్యాంక్‌ను ఏర్పాటు చేశారు. బుధవారం ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణతో కలిసి కాంగ్రెస్ పార్టీ నాయకులు, వెల్దండ గ్రామ మాజీ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనం సంపాదించిన సంపదలో కొంతైన సమాజ సేవకు వినియోగించాలన్నారు. ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీనాయకులు సంజీవ్‌కుమార్‌యాదవ్, వై.కృష్ణారెడ్డి, ఉప్పు ఆంజనేయులు, నారాయణ, మిర్యాల రాజయ్యపద్మతో పాటు తదితరులు ఉన్నారు.

ఐదు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన సోహేలుద్దిన్‌కు ఘన సన్మానం

కల్వకుర్తి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త: టీఎస్‌పీఎస్సీ నిర్వహించిన పరీక్షల్లో ఒకే సారి 5 ఉద్యోగాలు సాధించడం గొప్ప విషయమని కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం అన్నారు. కల్వకుర్తి పట్టణంలోని విస్డమ్ పాఠశాలలో విద్యను అభ్యసించిన సోహేలుద్దిన్ ఇటీవల టీఎస్‌పీఎస్సీ విడుదల చేసిన టౌన్ ప్లానింగ్ బిల్డింగ్ ఓవర్సర్ పరీక్షల్లో మొదటి ర్యాంక్ సాధించాడు. అంతే కాకుండా సోహేలుద్దిన్ టీఎస్‌పీఎస్సీ నిర్వహించిన పరీక్షల్లో 5 ఉద్యోగాలు సాధించాడు. ఈ సందర్భంగా సోహేలుద్దిన్‌ను మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, వైస్ చైర్మన్ షాహేద్‌లు శాలువాలతో సన్మానించి పుష్పగుచ్చం అందించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అంటోని మాత్యు, డైరెక్టర్లు రవీందర్, అష్టల్, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలి

విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

కల్వకుర్తి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త: దాతలు అందించే సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలని క్లాస్మెట్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు వాస రాఘవేందర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కలిమిచెర్ల రమేష్‌లు పిలుపునిచ్చారు. బుధవారం కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న 10వ తరగతి 133 విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేశారు. అంతర్జాతీయ మాతృభాష దినోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రసన్న అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో రాఘవేందర్, రమేష్‌లు మాట్లాడుతూ బాగా చదువుకొని ఉన్నత స్థాయికి చేరాలన్నారు. మాతృభాషను చిన్న చూపు చూడోద్దని, పర భాషపై పట్టు సాధించాలని కోరారు. విద్యార్థులకు ఎల్లప్పుడు క్లాస్మెట్ క్లబ్ అండగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో క్లాస్మెట్ క్లబ్ జిల్లా బాధ్యులు శ్రీధర్, కృష్ణయ్య, రమేష్ తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యే మేఘ రెడ్డి ఆర్థిక సహాయం

రేవల్లి,ఫిబ్రవరి 21,ప్రభాతవార్త: రేవల్లి మండల కేంద్రానికి చెందిన అనే వృద్ధురాలు నరసమ్మ (70) వయస్సు మంగళవారం సాయంత్రం ఆరోగ్యం బాగాలేక మృతి చెందాడు. బుధవారం రోజు బాధిత కుటుంబ ఈ విషయాన్ని రేవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఉమ్మడి మండలాల ఇంచార్జ్ సత్య శిలా రెడ్డి, వాడల పర్యతాలు విషయం ఎమ్మెల్యేతో వివరించగా మానవత దృక్పథంతో స్పందించి తూడి మేఘ రెడ్డి అభయస్తం ద్వారా 5000 వేల రూపాయలను వారి కార్యకర్తల ద్వారా ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి రాములు, యూత్ ప్రెసిడెంట్ శ్రీనివాసులు, కిసాన్ సెల్ అధ్యక్షుడు చిన్నారెడ్డి, బాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సుధాకర్, సురేష్, బాలయ్య వెంకటస్వామి, కృష్ణయ్య, పాల్గొన్నారు.

జీవిత లక్ష్యాలను చేరడానికి అపజయాలనే మెట్లుగా మలచుకోవాలి

చిన్న చిన్న సమస్యలకు భయపడవద్దు : జిల్లా ఎస్పీ రితిరాజు

గద్వాల ప్రతినిధి ఫిబ్రవరి 21 ప్రభాతవార్త: విద్యార్థులు తమ లక్ష్య సాధనలో ఎదురయ్యే అపజయాలను స్పిరిట్‌గా తీసుకుంటూ ముందుకు వెళితేనే తమ లక్ష్యాలను చేరుకుంటారని జిల్లా ఎస్పీ రితిరాజ్ తెలిపారు. గద్వాల్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సర విద్యార్థుల వీడ్కోలు సమావేశ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తమ జీవిత లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకోవాలని, ఆ లక్ష్యాన్ని చేరే క్రమంలో వచ్చే అడ్డంకులను, అపజయాలను మెట్లుగా మార్చుకోని అధిగమిస్తేనే తమ లక్ష్యాన్ని చేరుకుంటారని ఆ దిశగా విద్యార్థుల అడుగులు వేయాలని అన్నారు. తమకు వచ్చే ప్రతి అడ్డంకిని వేయాలని అన్నారు. తమకు వచ్చే ప్రతి అడ్డంకిని తమకు అనుకూలంగా మాల్చుకోవాలని, అపజయాలను స్పిరిట్‌గా తీసుకోవడం అలవర్చుకోవాలని అప్పుడే తమ డ్రీమ్స్‌ను చేరుకుంటారని అన్నారు. విద్యార్థులు ప్రతి రోజు తమ లక్ష్యాన్ని గుర్తు చేసుకోవాలని, అలాగు ప్రతి రోజు తమ అలవాట్లను గుర్తు చేసుకుని వాటిలో తమ లక్ష్యాన్ని చేరేందుకుఅడ్డంకిగా ఉన్నాఅలవాట్లను వదులుకోవాలని, ఉపయోగపడే అలవాట్లను మెరుగుపరుచుకోవాలని అన్నారు. కష్టపడకుండా గోల్స్‌ను ఆశించవద్దని, ఎక్కువ సమయం మంచి బుక్స్ ను చదివేందుకు ఉపయోగించాలని సూచించారు. ప్రతి విద్యార్థి తమ గోల్‌కు, తమ తల్లిదండ్రులకు తనకు ప్రియరిటిని ఇచ్చుకున్నాకే స్నేహితులకు ఇవ్వాలని సూచించారు. మహిళ విద్యార్థులు తమ లక్ష్యాలను తల్లిదండ్రుల ముందు ఉంచాలని, ఇతరులపై ఆధారపడకుండా ఆర్థికంగా స్వతంత్రంగా ఎదిగేందుకు విద్య ఒక్కటే మార్గమని, చిన్న చిన్న సమస్యలకు బయపడవద్దని అన్నారు. జీవితంలో స్థిరపడినాకే వివాహాలు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంటర్మీడియట్ బోర్డు జిల్లా అధికారి హృదయరాజు, ప్రిన్సిపాల్ వీరన్న, అధ్యాపకులు బాలకృష్ణ, శిరీష, బోరవెల్లి పవన్‌కుమార్, శేఖర్, కలీముల్లా, గీతా, అనూష, సుతారి గోపి, ఎస్.నరసింహులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతున్న ఎస్పీ రితిరాజు

విద్యార్థులు మానసికమైన ఒత్తిడికి గురికావద్దు

బిజినేపల్లి,ఫిబ్రవరి21 ప్రభాతవార్త: విద్యార్థులు ఎక్కువకాలం పాటు ఒత్తిడికి గురికావడం వల్ల శరీరంపై తీవ్ర ప్రతికూల ప్రభావాలు ఉంటాయని వైద్యాధికారి డా. మాధురి సూచించారు. పాలెం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, తోటపల్లి సుబ్రహ్మణ్యం మెమోరియల్ హైస్కూల్‌లో పదవ తరగతి విద్యార్థులకు మానసిక సమస్యలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డా. మాధురి మాట్లాడుతూ స్ట్రెస్ అనేది చాలా రకాలుగా ఉంటుందని, అది ఫిజికల్ స్ట్రెస్, మెంటల్ స్ట్రెస్, సైకాలజికల్ స్ట్రెస్, ఫైనాన్షియల్ స్ట్రెస్ ఉంటాయని తెలిపారు. స్ట్రెస్ వల్ల ఆరోగ్య సమస్యలు వస్తాయని తెలియజెప్పారు. మానసిక ఒత్తిడి అనేది మనం కల్పించుకున్నది దాన్ని రాకుండా చూసుకోవాలని చెప్పారు. కంట్రోల్ చేయలేని వాటిని గురించి అతిగా అనగా ఎక్కువగా ఆలోచించడమే స్ట్రెస్ అని ఆమె తెలియజేశారు. ప్రతి విద్యార్థిని, విద్యార్థులు నేను ఎలాంటి ఒత్తిడినైనా సరే హ్యాండిల్ చేయగలను అనే నమ్మకం ఉంటే స్ట్రెస్ మనలను దరిచేరదు అని చెప్పారు. విద్యార్థినీ, విద్యార్థులు ముఖ్యంగాఐదు అలవాట్లను తగ్గించుకోవాలని అవి అతిగా తినటం అతిగా మాట్లాడడం, అతిగా చూడడం పాటిస్తే జీవితంలో ఒత్తిడి దరిచేరదని అన్నారు. మెడికల్ సైన్స్ ప్రకారం శారీరకంగా బలహీనంగా ఉండడం వల్లనే మానసిక జబ్బులు వస్తాయని తెలియజేశారు. ఈ రోజుల్లో మల్టీ టాస్కింగ్ వల్ల సులభంగా హాయిగా సరళంగా తేలికగా గడపలేకపోతున్నారని చెప్పారు. ఒత్తిడి వలన మానసిక ఆందోళన అనుమానము బోర్‌కొట్టడం, నిద్రలేమి, బరువు తగ్గడం, పెరగడం అని ఒత్తిడి ఆర్థిక భారము మానసిక సంబంధాలు తెగిపోవడం వలన సమాజము ఒత్తిడికి లోనవుతున్నట్లు వివరించారు. మంచి ఫిట్‌నెస్ కోసం ప్రతిరోజు 7 నుంచి 8 గంటల నిద్ర అవసరం. దీనికంటే తక్కువ నిద్రపోవడం వల్ల రోజంతా మీ శరీరం అలసిపోతుంది. ఇది మీ మనస్సు, కళ్ళను కూడా ప్రభావితం చేస్తుంది. దీనివల్ల మానసిక ఒత్తిడికి కూడా గురికావాల్సి వస్తుందని చెప్పారు. కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ కె. గోవర్ధన్, ఎఎన్‌ఎం గజవర్ధనమ్మ, ఆశా వర్కర్లు షమీం, జయమ్మ, వరలక్ష్మి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు ఉపాధ్యాయులు రాజు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న డా. మాధురి

క్రీడలతో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయి

-అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ సోలపోగుల స్వాములు

కల్వకుర్తి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త: క్రీడల వల్ల ఆరోగ్యంతో పాటు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ సోలపోగుల స్వాములు అన్నారు. ఈ నెల 25న హైదరాబాద్ నగరంలోని కొల్లూరు గాడియం స్పోర్ట్టోపియ పాఠశాలలో నిర్వహించే తెలంగాణ రాష్ట్ర 400 మీటర్ల చాంపియన్‌షిప్ పోటీలకు సంబంధించి బుధవారం కల్వకుర్తి పట్టణంలోని సీబీఎం కళాశాల మైదానంలో నిర్వహించిన జిల్లా స్థాయి బాలుర, బాలికల అండర్ 14, 16,18,20 విభాగాల్లో ఎంపికలను అథ్లెటిక్స్ అసోషియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ సోలపోగుల స్వాములు జెడా ఊపి ప్రారంభించారు. పోటీలకు జిల్లా నుంచి 150మందికి పైగా క్రీడాకారులు హాజరయ్యారు. క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరిచిన 10మంది క్రీడాకారులను రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపిక చేసి ధృవీ కరణ పత్రాలను అందించారు. కార్యక్రమంలో జాయింట్ సెక్రటరి పరుశరాం, పీడీ షంషీర్‌అలీ, పీఈటీలు కరుణాకర్, సుదర్శన్, శంకర్, రాజేందర్, స్వేరోస్ నాయకులు తురాబ్, భీమయ్య ఉన్నారు.

ధృవీకరణ పత్రాలను పంపిణీ చేస్తున్న దృశ్యం

నేడు బొడ్రాయి ప్రతిష్టాపన

ఆత్మకూరు, ఫిబ్రవరి21 ప్రభాతవార్త: ఆత్మకూరు మండలంలోని జూంపల్లి గ్రామంలో బుధవారం రోజు గ్రామంలో బొడ్రాయి ప్రతిష్టపన కార్యక్రమం ప్రారంభమవుతుందని నిర్వాహకులు గ్రామ సర్పంచు తుంపల్లి లక్ష్మీకాంత్‌రెడ్డి విలేకరులకు తెలిపారు. గ్రామంలో బొడ్రాయి ప్రతిష్టాపననతో పాటుగా నూతనంగా నిర్మించినటువంటి శివాలయాన్ని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి చేతులమీదుగా ప్రారంభోత్సవం చేయనున్నట్లుగా ఆయన తెలిపారు. బుధవారం ఉదయం శివాలయం పంచ ప్రతిష్ట విగ్రహాలు శివుడువినాయకుడు సుబ్రహ్మణ్యస్వామి, లక్ష్మీనారాయణ నవగ్రహాలతో పాటుగా ధ్వజస్తంభం కార్యక్రమం ఉంటుందని ఈ కార్యక్రమానికి శివభక్తులతో పాటుగా ప్రజాప్రతినిధులందరూ కూడా హజరై దిగ్విజయంగా కొనసాగించాలని ఆయన తెలిపారు.

మండల స్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి21 ప్రభాతవార్త: జిల్లాలోని 20 మండల కేంద్రాల్లో బుధవారం మండల స్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తెల్కపల్లిలో మండల స్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్ పేపర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో శాస్త్రా సాంకేతికతను ప్రయోగ నైపుణ్యాలను, ఆలోచన శక్తిని పెంపొందించడానికి ఇటువంటి టాలెంట్ టెస్ట్‌లు ఉపయోగపడుతాయన్నారు. మండల స్థాయిలో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థినీ,విద్యార్థులు రాష్ట్రస్థాయిలో పాల్గొంటారని తెలిపారు. మండల స్థాయిలోగెలుపొందినవిద్యార్థులకు డీఈఓ ప్రత్యేకంగా అభినందించారు.

ఫీడర్ ఛానళ్ల మరమ్మతులతో సాగు వనరులకు అధిక ప్రాధాన్యత

ఉప్పునుంతల,ఫిబ్రవరి 21 ప్రభాతవార్త: మండలంలోని ఆయా గ్రామాల చెరువులకు అనుసంధానమైన ఫీడర్ ఛానల్‌ను మరమ్మతులు చేయాలని ఎంపిడిఓ లక్ష్మణ్ రావు అన్నారు. బుధవారం ఆయన ఉప్పునుంతల పరిధిలోని మల్లప్పవాగు నుంచి మహాసముద్రం వరకు చేపట్టిన ఫీడర్ ఛానల్ పనులను ఆయన పరిశీలించారు. ఉపాధిహామీ ఎపిఓ ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలీలకు ఉపాధి కల్పించడమే కాకుండా చెరువులు అనుసంధానమైన ఫీడర్ ఛానల్ పనులను ప్రారంభించినట్లు ఆయన చెప్పారు. ఇందులో భాగంగా కాలువల్లో కంప చెట్లను, పిచ్చి మొక్కలను తొలగిస్తున్నారు. కాలువల్లో పేరుకుపోయిన మట్టిని తొలగించాలన్నారు. వర్షాకాలంలో వర్షపు నీటి ప్రవాహానికి అంతరాయం లేకుండా నేరుగా చెరువుల్లోకి చేరుకునే విధంగా లింకు కాలువలను మరమ్మతులు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ స్పెషల్ ఆఫీసర్, ఎంపిడిఓ లక్ష్మణ్‌రావు, ఉపాధిహామీ ఎపిఓ సుదర్శన్‌గౌడ్, ఫీల్డ్ అసిస్టెంట్ మల్లయ్య, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

విద్యార్థులు కష్టపడి ఇష్టపడి చదవాలి

సమావేశంలో మాట్లాడుతున్న ఇంటర్ విద్యాధికారి వెంకటరమణ

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త: ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల, నాగర్‌కర్నూల్‌లో నిర్వహించిన కళాశాల వార్షికోత్సవ వేడుకలకు జిల్లా ఇంటర్ విద్యాధికారి వెంకటరమణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో సమయం వృధా చేయకుండా కష్టపడి చదివితే వాళ్లు ఎంచుకున్న లక్ష్యాన్ని సులువుగా చేరుకోవచ్చునని కళాశాల విద్యార్థులకు పిలుపునిచ్చారు. త్వరలోనే వార్షిక పరీక్షలు ఉన్నందున ఒక ప్రణాళిక ప్రకారం పరీక్షలకు సంసిద్ధం కావాలన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.అనసూయ, ఎస్.మాధవి, ప్రధానోపాధ్యాయులు భాస్కర్‌రెడ్డి, లత, ఉన్నారు.

వృద్ధులకు వైద్య సంచార వైద్య శిబిరం

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త: రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నాగర్‌కర్నూల్ మండల పరిధిలోని మంతటి గ్రామంలో వృద్ధులకు సంచార వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ సెక్రటరి రమేష్‌రెడ్డి మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ సుధాకర్‌లాల్ ఆదేశాల మేరకు సీనియర్ సిటిజన్స్ కోసం రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సంచార వైద్య శిబిరంలో 92 మంది వృద్ధులకు రక్త, బీపీ పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులను అందించారు. కార్యక్రమంలో యూత్ రెడ్ క్రాస్ జిల్లా కన్వీనర్ కుమార్, మెంబర్ కృష్ణారావు, వైద్యాధికారులు కేశవులు, అనురాధ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

తూనికల విషయంలో నాణ్యత పాటించాలి

వనపర్తి ప్రతినిధి ఫిబ్రవరి21 ప్రభాతవార్త: తూనికల విషయంలో దుకాణ సముదాయ యజమానులు నాణ్యతను పాటించాలని జిల్లా తూనికల అధికారి సత్యనారాయణ సూచించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని పలు దుకాణ సముదాయంలోని తూనికల మిషన్‌లను సిబ్బందితో కలిసి ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి దుకాణ సముదాయ యాజమానులు తూనికల మిషన్‌లను రెన్యువల్ చేసుకోవాలన్నారు. ప్రజలు కొనుగోలుచేసే పరిమితి నాణ్యత కచ్చితంగా ఉండాలని ఎవరైన కొలతల్లో తక్కువగా ఇస్తున్నట్లు సమాచారం ఇస్తే శాఖ పరమైన చర్యలు ఉంటాయని ఆయన సూచించారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

బిజినేపల్లి,ఫిబ్రవరి21 ప్రభాతవార్త: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందించే భోజనం నాణ్యతగా అందించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని యూత్ కాంగ్రెస్ నాయకులు వేణు కోరారు. నందివడ్డెమాన్ గ్రామంలో బుధవారం ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని యూత్ కాంగ్రెస్ నాయకులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన వారు నాణ్యతగా లేకపోవడంపై వర్కర్లను ప్రశ్నించారు. విద్యార్థులతో పాటు భోజనం చేసిన యూత్ కాంగ్రెస్ నాయకులు అధికారులు పర్యవేక్షణ లేకపోవడం వల్లే నాణ్యతతో కూడిన భోజనం పేద విద్యార్థులకు అందడం లేదని రుచి పచి లేని భోజనంతో విద్యార్థులు నెలల తరబడి అర్థాకలితో అలమటిస్తున్నారని వాపోయారు. వర్కర్లకు ఐదు నెలలుగా బిల్లులు అందకపోవడంతో అప్పులు చేసి విద్యార్థులకు భోజనాలు పెటాల్సిన దుస్థితి ఏర్పడిందని వాపోయినట్లు వివరించారు. ఇప్పటికైనా అధికారులు చర్యలు చేపట్టి విద్యార్థులకు నాణ్యమైన బోధన అందేలా చూడాలని, వంటబిల్లునుసకాలంలోఅందించాలని కోరారు. కార్యక్రమంలో మధు, వేముల సాయి, విష్ణు, ముత్తగారి ఉషన్న పాల్గొన్నారు.

చింతల ఆంజనేయస్వామి సన్నిధిలో మాజీ మంత్రి

వనపర్తి టౌన్,ఫిబ్రవరి 21,ప్రభాతవార్త: శివస్వాములదీక్ష, యాత్ర దిగ్విజయంగా జరగాలి. బుధవారం నాడు ఉదయం మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి పట్టణములో చింతల ఆంజనేయస్వామి దర్శనం చేసుకొన్నారు. అనంతరం శివస్వాముల ఆహ్వానం మేరకు శివద్దీక్షాపరులను కలుసుకొని ప్రతి ఏటా స్వాములకు సహకారం అందించామని ఇదేవిధంగా రాబోవు రోజులలో శివస్వాములు దీక్ష, యాత్ర దిగ్విజయంగా కొనసాగడానికి నా సహకారం ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా గురుస్వామి ధర్మయ్య నిరంజన్ రెడ్డికి శాలువా కప్పి సన్మానించారు. మాజీ మంత్రి నిరంజన్ రెడ్డితో పాటు మున్సిపల్ చైర్మెన్ గట్టు యాదవ్, శివస్వాములు, బాలు, మురళి, శాంతి, బంగాలే. రఘు, పుష్పక మోహన్, మన్నెం, రాజు, శంకర్, తోట, శ్రీను ఉన్నారు.

వనపర్తి అడిషనల్ ఎస్పీ (సాయుధ రిజర్వ్ పోలీస్ అధికారి)గా ఎస్.వీరారెడ్డి

వనపర్తి టౌన్,ఫిబ్రవరి 21,ప్రభాతవార్త: రాష్ట్రంలో సాధారణ బదిలీలలో భాగంగా వనపర్తికి కొత్త అడిషనల్ ఎస్పీ సాయుధ రిజర్వ్ పోలీస్ అధికారిగా ఎస్.వీరారెడ్డి బదిలీపై హైదరాబాద్ ఇంటెలిజెన్సీ (ఐఎస్‌డబ్ల్యూ) నుండి వనపర్తి కి అడిషనల్ ఎస్పీగా ఏఆర్‌గా రావడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి,కి మర్యాదపూర్వకంగా పుష్పగుచ్చం అందజేసి కలిశారు. అనంతరం వనపర్తి ఎఆర్ అడిషనల్ ఎస్పీగా బాధ్యతలు స్వీకరించడం జరిగింది. నూతనంగా వచ్చిన అడిషనల్ ఎస్పీఏఆర్ ఎస్.వీరారెడ్డి మాట్లాడుతూ వనపర్తిజిల్లాలో శాంతి భద్రతలుకాపాడేందుకుపూర్తి స్థాయిలోపనిచేస్తానని అడిషనల్ ఎస్పీ చెప్పారు.

ఓ విప్లవ ఆయుధం అనే పుస్తకంపై అధ్యయనం

వనపర్తి టౌన్ ఫిబ్రవరి 21 ప్రభాతవార్త: ఫిబ్రవరి 21 రెడ్ బుక్స్ డే సందర్భంగా లెనిన్ ఓ విప్లవ ఆయుధం అనే పుస్తకం పై అధ్యయనం చేయడం జరిగింది. పార్టీ సభ్యులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పుట్ట ఆంజనేయులు పాల్గొని ప్రసంగించారు. మానవాళి విముక్తికి సాగే విప్లవ ప్రగతికి ధ్రువ నక్షత్రం లెనిన్ అని 1870 లో రష్యా దేశంలో జన్మించిన లెనిన్ 1924 జనవరి 21 న మరణించారు. 100 సంవత్సరాలు ఆయన మరణించి అవుతున్న ప్రపంచమంతా లెనిన్ శతవర్ధంతి సభలను విజయవంతంగా నిర్వహించుకుంటుంది. ప్రపంచంలో లెనిన్ ఆలోచనలపైన రెడ్ బుక్స్ డే సందర్భంగాకమ్యూనిస్టూ పార్టీకార్యకర్తలు అంతా అధ్యయనం బృందాలుగా ఏర్పడి ఆయన జీవితం ఆయన చేసిన కృషి సాధించిన రష్యావిప్లవం. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేకలఆంజనేయులు, సిపిఎం పట్టణకార్యదర్శి డి.కురుమయ్య, జి.గట్టయ్య, జి.రాబర్టు, శ్రీనివాసులు, నందిమల్ల రాములు, బి.కురుమయ్య, ఎం.మన్యం, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

కంసానిపల్లిలో మాతృభాషా దినోత్సవం

ఉప్పునుంతల,ఫిబ్రవరి21 ప్రభాతవార్త: మండల పరిధిలోని కంసానిపల్లి ప్రాథమిక పాఠశాలలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. బుధవారం చిమ్మపూడి ఫౌండేషన్, హైదరాబాద్ వారి సౌజన్యంతో పద్యపఠన పోటీలు నిర్వహించారు. గెలుపొందిన వారికి సన్మాన పత్రము, తెలుగు సాహిత్యానికి సంబంధించిన పుస్

ఆడబిడ్డలను కోటీశ్వరులను చేస్తాం

- రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి
- కోస్గిలో మహిళా సంఘాలతో ఆత్మీయ సమ్మేళనం పాల్గొన్న స్పీకర్, మంత్రులు, ఎమ్మెల్యేలు

మహబూబ్‌నగర్ బ్యూరో, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త: ఆడ బిడ్డలను కోటీశ్వరులను చేయడమే తమ లక్ష్యమని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అన్నారు. బుధ వారం ఆయన నారాయణపేట జిల్లా కోస్గి పట్టణంలో సుమారు 4400 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి హెలికాప్టర్ ద్వారా కోస్గి పట్టణానికి చేరు కుని ఫుట్‌బాల్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన మహిళా స్వ యం సహాయక సంఘాల ఆత్మీయ సమావేశానికి హాజ రుకాగా, పోలీస్ గౌరవ వందనాన్ని స్వీకరించారు. అక్కడే ఏర్పాటు చేసిన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన తర్వాత మహిళా స్వయం సహాయక సంఘాలు ఏర్పా టు చేసిన స్టాల్స్‌ను సందర్శించి వారిలో ముచ్చటిం చారు. అనంతరం మహిళా సంఘాల ప్రతినిధులతో నిర్వహించి ఆత్మీయ సమావేశంలో వారితో ముఖాముచ మాట్లాడారు. వివిధ మహిళా సంఘాల తరపున, శ్రీదేవి, పోలేపల్లి గ్రామం నుంచి పద్మమ్మ, కోస్గి మండలం ఈజీ పూర్ నుండి వికలాంగురాలైన మొగులమ్మ, వికారాబాద్ జిల్లా హుస్నాబాద్ గ్రామానికి చెందిన వసంత, దౌల్తా బాద్‌కు చెందిన యశోదమ్మ, శ్రీదేవిలు వారు మహిళా సంఘాలలో చేరి సాధించిన విజయాలను రాష్ట్ర ముఖ్య మంత్రికి వివరించారు. హాజమ్మ జోగిని వ్యవస్థపై మాటా డారు. వారితో ముఖాముచ సందర్భంగా రాష్ట్ర ముఖ్య మంత్రి మాట్లాడుతూ ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయ డమే తమ లక్ష్యమని అన్నారు. మహిళా స్వయం సహా యక సంఘాలను అభివృద్ధిలో భాగస్వాములను చేస్తా మని తెలిపారు. కుటుంబం ఆర్థికంగా బాగుపడాలంటే ఆడపిల్లల చేతిలో నగదు ఉండాలన్నదే తమ ఉద్దేశం అని దీనిని దృష్టిలో ఉంచుకుని సంఘాలను బలోపేతం చేస్తామన్నారు. ఇదివరకే మహిళా సంఘాలకు రాష్ట్రం లోని పాఠశాలలు, రెసిడెన్షియల్ కళాశాలలు, హాస్టళ్ల విద్యార్థుల యూనిఫామ్స్ కుట్టే పనిని అప్పగిస్తామని తెలపడం జరిగిందని, దీంతో పాటు నూతన మిషన్లు ఇస్తామని, ఆర్థిక సహకారం అందిస్తామని దీంతో గ్రామీణ మహిళలు బలపడతారని తెలిపారు. గతంలో కోస్గి ప్రాంతంలో మహిళా సంఘాలు కందులను కొను గోలు చేసి ఒక్కొక్కసారి నష్టాలను చవిచూశారని, ఇప్పు డు అలా కాకుండా ఐకెపి ద్వారా రుణాలు ఇవ్వడమే కాకుండా, ఐకెపి సంఘాలను బలోపేతం చేస్తామని, పంటలన్నింటిని ఐకెపి ద్వారా కొనుగోలు చేస్తామని,

మాట్లాడుతున్న ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి

బట్టలు కుట్టే పనితోపాటు, ఇతర పనులు కల్పిస్తామని తెలిపారు. కొడంగల్ ప్రాంతానికి 4 వేల కోట్ల రూపా యలతో కృష్ణా జిల్లాలను తీసుకురానున్నామని 500ల కోట్లతో రహదారులను తేవడమే కాకుండా, మెడికల్ కళాశాల, ఇంజనీరింగ్ కళాశాలలు వంటి అన్నింటిని ఈ ప్రాంతానికి తీసుకువచ్చామని, భవిష్యత్తులో రాష్ట్రంలో ఇతర ప్రాంతాల నుండి కొడంగల్‌కు వచ్చి విద్యనభ్య సించే విధంగా తీర్చిదిద్దుతామన్నారు. 12 కోట్ల రూపా యలతో జూనియర్ కాలేజీ తీసుకువచ్చామని, బిసి వెల్ఫేర్ పాఠశాలను, కోస్గిలో డిగ్రీ కళాశాల వెటర్నరీ కళాశాలను తీసుకురావడం జరిగిందని పిల్లలను బాగా చదివించినప్పుడే మనం బాగుపడతామని, అందువల్ల బాగా చదివించాలని పిలుపునిచ్చారు. గతంలో ఈ ప్రాం తంలో చదువుకునేందుకు అవకాశాలు లేవని ఇప్పుడు అన్ని అవకాశాలను కల్పిస్తామని అన్నారు. కోస్గి ప్రాంతా న్ని అభివృద్ధి చేసేందుకు ప్రత్యేకంగా కోస్గి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీని ఏర్పాటు చేసి 4400 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టామని ముఖ్య మంత్రి తెలిపారు. పోలేపల్లి, హుస్నాబాద్ గ్రామాలకు మహిళా సమాఖ్య భవనాలను మంజూరు చేస్తున్నట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి 177 కోట్ల, 53 లక్షల, 97 వేల రూపాయల చెక్కును 3083 మహిళా సంఘాల సభ్యులకు అందజే శారు. కోస్గి పట్టణానికి నారాయణరెడ్డి అనే వ్యక్తి అందిం చిన అంబులెన్స్‌ను ప్రారంభించారు. రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఢిల్లీలో రాష్ట్ర అధికార ప్రతినిధి మల్లురవి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారువేం నరేందర్‌రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎ. శాంతకుమారి, ఎమ్మెల్యే ఎన్నం శ్రీనివా స్‌రెడ్డి, వంశీకృష్ణ, చిట్టెం పర్ణి కారెడ్డి, వాకిటి శ్రీహరి, కసిరెడ్డినారాయణరెడ్డి, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, కమిషనర్ అనిత రామచంద్రన్, ఆథేర్‌సిన్హా, ఉమర్ జలీల్, నారా యణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, వికారాబాద్ జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి తదితరులు హాజరయ్యారు.

విజయ సంకల్ప యాత్ర విజయవంతం చేయండి

జడ్చర్ల, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త: జడ్చర్ల నియోజకవర్గానికి రేపు విజయ సంకల్ప యాత్ర చేరుకుంటుందని యాత్రను విజయవంతం చేయాలని బిజెపి నాయకులు కోరారు. ఈ మేరకు జడ్చర్ల మున్సిపాలిటీలో భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో విజయ సంకల్పయాత్ర పోస్టర్లు విడుదల చేశారు. ఈనెల 23న షాద్‌నగర్ నియోజకవర్గం నుండి జడ్చర్ల నియోజకవర్గంలోని బాలానగర్‌లో మొదటి సభ, జడ్చర్ల మున్సిపాలిటీలో కార్నర్ మీటింగ్ ఉంటు ందని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. దేశంకోసం మోదీ మోదీ కోసం మనం విజయ సంకల్ప యాత్ర కలిసి కదులుదాం మరోసారి మోదీని గెలిపిద్దామనే ఉద్దేశంతో అడుగులు వేస్తున్నామన్నారు. బిజెపితో ముందడుతు వేసేందుకు 9904119119 నంబర్‌కు మిస్‌కాల్ ఇవ్వండని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పట్టణాధ్యక్షుడు సామల నాగరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రతాప్‌రెడ్డి, ఉపాధ్యక్షులు శ్రీనివాస్‌గౌడ్, రాష్ట్ర కౌన్సిలింగ్ మెంబర్ కృష్ణయ్య, జిల్లా అధికార ప్రతినిధి సామల నర్సింహులు, మాజీ సర్పంచ్ సీతారాం, జిల్లా కార్యవర్గ సభ్యులు మధురాజశేఖర్‌రెడ్డి, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు కొంగలి శ్రీకాంత్, బిజెవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సాహితిరెడ్డి, కిసాన్‌మోర్చా జిల్లా అధికార ప్రతినిధి నవీన్, టౌన్ ప్రధాన కార్యదర్శి వెంకట్, జగదీష్, అమర్నాథ్‌గౌడ్, మల్లేష్, శంకర్, జ్యోతి, అంజలి, సోషల్ మీడియా నవీన్‌చారి తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న బిజెపి నాయకులు

మైనార్టీ యువనేత వసీంకు ఎమ్మెల్యే పరామర్శ

వనపర్తి టౌన్ ఫిబ్రవరి 21 ప్రభాతవార్త: వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రజా వైద్యశాల ఆసుపత్రి లో డెంగీ జ్వరం తో చికిత్స పొందుతున్న టియంఆర్ మైనార్టీ యువనేత వసీంను వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి పరామర్శించారు. డాక్టర్లతో చికిత్స వివరాలు తెలుసుకుని మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. ఎమ్మెల్యే వెంట ఎంపీపీ కిచ్చారెడ్డి, మాజీ ఎంపీపీ సత్యశీలరెడ్డి, మైనారిటీ నేతరహీమ్, వనపర్తి జిల్లా కాంగ్రెస్ సమన్వయకర్త సతీష్, పెబ్బేర్ మండల్ కాంగ్రెస్ నేత బిరం రాజ శేఖర్‌రెడ్డి, ఖాజాబాబా, యాకుబ్ పాషా, ఇర్ఫాన్, ఖాదర్, వనపర్తి పట్టణ కాంగ్రెస్ నేతలు తదితరులు పాల్గొన్నారు.

దళిత యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్ మండల కమిటీ ఎన్నిక

చిన్నంబావి, ఫిబ్రవరి21 ప్రభాతవార్త: మండల కేంద్రంలో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు బాబు ఆధ్వర్యంలో దళిత యూనియన్ వర్కింగ్ జర్నలిస్టు మండల కమిటిని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కమిటి ఏర్పాటుకు ముఖ్య అతిథిగా డియుడబ్ల్యుజె వ్యవస్థాపక అధ్యక్షులు రాం ప్రసాద్, వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి జె. పార్వతయ్య ఆధ్వర్యంలో మండల కమిటిని ఏర్పాటు చేసుకోవడం జరిగింది. దళిత జర్నలిస్టుల సమస్యలపైన వారి అభ్యున్నతి కోసం దళిత యూనియన్ వర్కింగ్ జర్న లిస్టు సంఘం పని చేస్తుందని వ్యవస్థాపకులు రవి ప్రసాద్ తెలిపారు. అనంతరం చిన్నంబావి మండల కమిటిని ఎన్నుకోవడం జరిగింది. దళిత యూనియన్‌వర్కింగ్ జర్నలిస్టు మండలఅధ్యక్షునిగా పెరుమాళ్ల వెంక టేష్, మండల ఉపాధ్యక్షులుగా టి. కురుమయ్య, పోతుగంటి చెన్నయ్య, నాగరాజులు, ప్రధాన కార్యదర్శి విష్ణు, సహాయకార్యదర్శి డి. కురుమా య్య, తిరుపతయ్య, ప్రచారకార్యదర్శి కె. శివకృష్ణ, నరసింహ, కోశాధికారి శ్యాంప్రసాద్, సభ్యులు బండారుస్వామి, మీసాలనాగరాజు, మధు, సహదే వుడు, భానుప్రకాష్‌లను కమిటి సభ్యులుగా ఎన్నుకున్నారు. జిల్లా ఉపా ధ్యక్షులు జయరాములు ఎన్నికైన కమిటి సభ్యులందరిని ఘనంగా శాలు వాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

సీపీఎస్ ఉద్యోగుల క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే యెన్నం

మహబూబ్‌నగర్ బ్యూర్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త: సీపీఎస్ ఉద్యోగుల రూపొందించిన 2024 నూతన సంవత్సర క్యాలెండర్‌ను మహ బూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి బుధవారం సాయంత్రం సీపీఎస్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యెన్నం మాట్లాడుతూ సీపీఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయులకు పాతపెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టోలోనే ఉంద ని, పాతపెన్షన్ విధానాన్ని ఖచ్చితంగా అమలు చేస్తామని యెన్నం స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎస్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గంగాపురం స్థితప్రజ్ఞ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్వాల్ శ్రీకాంత్, రాష్ట్ర కోశాధికారి ఈడిగ నరేష్‌లతో పాటు జిల్లా అధ్యక్షుడు సనాతన బాల స్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రకాంత్‌తో పాటు సంఘం సభ్యులు గడ్డం వెంకటేష్, విజయ్‌కుమార్, సురగోని నరేష్‌గౌడ్, రాఘవేంద్ర, వెంకటయ్యగౌడ్, రాఘవేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, మల్లేష్, గోవర్ధన్, విష్ణువర్ధ న్‌గౌడ్, జాకీర్, రమానాయుడు, ప్రేమ్కిల్ల, హెలెన్, బుచ్చమ్మ పాల్గొన్నారు.

ఇద్దరు బాలికలు అదృశ్యం

కేసు నమోదు చేసి గాలింపు చర్యలు వేగవంతం చేసిన పోలీసులు

వనపర్తి టౌన్ ఫిబ్రవరి 21 ప్రభాతవార్త: ఇద్దరు చిన్నారులు అదృ శ్యమైన సంఘటన మంగళవారం జిల్లా కేంద్రంలో చోటు చేసు కుంది. పట్టణ సిఐ నాగభూషణ రావు తెలిపిన వివరాల ప్రకా రంగా జిల్లా కేంద్రానికి చెందిన పావని, మౌనిక అనే ఇద్దరు బాలి కలు రోజువారీగా పాఠశాలకు వెళ్లి సాయంత్రం తిరిగి రాలేదని రాత్రి వరకు బాలికల తల్లిదండ్రులు చుట్టు పక్కల వెతికగా కనిపించక పోవ డంతో పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం జరిగింది. బాలికల తల్లి దండ్రుల ఇచ్చిన ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసును నమోదు చేయడం జరిగింది. మూడు ప్రత్యేక బృందాల ద్వారా గాలింపు చర్యలు చెప్పిటి నట్లు సిఐ తెలిపారు. బాలికల ఆచూకి తెలిసినట్లయితే వనపర్తి సర్కిల్ సిఐ 8712670611 వనపర్తి టౌన్ ఎస్ఐ 8712670612 నెంబర్‌కు సమాచారం ను అందించాలన్నారు.

డిసిసిబి బ్యాంకు నిర్మాణానికి స్థల పరిశీలన

ఇటిక్యాల, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త: మండల పరిధిలోని ఎర్రవల్లి చౌర స్తాలో డిసిసిబి బ్యాంక్ నిర్మాణానికి బుధవారం ఉమ్మడి జిల్లా డిసిసిబి బ్యాంక్ ఇంఛార్జి ఛైర్మన్ వెంకటయ్య పుటాన్‌దొడ్డి సహకార సంఘం ఛైర్మన్ రంగారెడ్డితో కలిసి స్థలాన్ని పరిశీలించారు. అంతకు ముందు బీచుపల్లి ఆంజనేయస్వామి ఆలయంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వ హించగా ఆలయ అర్చకులు స్వామివారి శేషవస్త్రాలతో సత్కరించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో డిసిసిబి బ్యాంక్ సీఈఓ లక్ష్మ య్య, డైరెక్టర్ విష్ణువర్ధన్‌రెడ్డి, పుటాన్‌దొడ్డి సింగిల్‌విండో సీఈఓ శ్రీని వాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పాలమూరు ఎండబెట్టిన్రు..

(మొదటి పేజీ తరువాయి)

పిలిచి పంచభక్ష పరమాన్నం పెట్టి 203జీవో ద్వారా రాయలసీమను రత నాల సీమ చేస్తా అంటూ చెప్పాడని, మంత్రి రోజా పిలిస్తే వెళ్లి నీటుకోడి పులుసు తిని నీళ్లిస్తామని మాట ఇచ్చాడు కానీ పాలమూరుకు నీళ్లివ్వాలన్న సోయి ఎందుకు రాలేదని ఫైర్ అయ్యారు. పాలమూరు ప్రజలు ఎంపీగా గెలిపిస్తే నీళ్లు ఇవ్వకుండా మళ్లీ ఎడారిగా మార్చే కుట్ర చేశారని ఆరోపిం చారు. పాలమూరును ఎండబెట్టింది కేసీఆరే అని చెప్పారు. అందుకే గత ఎన్నికల ముందేఇచ్చిన మాట ప్రకారంతాను ఎమ్మెల్యేగా గెలిచి నేడు ముఖ్య మంత్రిగా మళ్లీ కొడంగల్ గడ్డకు వచ్చి సుమారు 5వేల కోట్ల నిధులు తీసుకొ చ్చానని వెల్లడించారు. నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం 69జీవో మంజూరు చేయించాని గుర్తుచేశారు. ఉమ్మడి రాష్ట్రంలో 7.10 టీఎంసీల సామర్థ్యంతోలక్షా7వేల ఎకరాలకు నీళ్లందేలాప్రాజెక్టుకు అనుమతులు పొందా మన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణలోని ప్రాజెక్టు ఆగిపోయాయంటే అర్థముందని, తెలంగాణ వచ్చాక కూడా ప్రాజెక్టులు పడావు బడ్డాయంటే బీఆర్ఎస్ నాయకుల అసమర్థతే కారణమన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటే నన్నారు. వాళ్లవి చీకటి ఒప్పందాలన్నారు. ప్రధాని మోడీ పాలమూరులో మా ఇచ్చారని పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి జాతీయ హోదా విష యం ఏమైందని ప్రశ్నించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి, డీకే అరుణ, జితేందర్‌రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. వికారాబాద్ నుంచికొడంగల్ ద్వారా కృష్ణా రైల్వే లైన్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు మంజూరు చేయిస్తే కనీసం తట్టెడు మట్టి కూడా తీయకుండా పదేండ్లు అధికారంలో ఉండి మోడీ మోసం చేశారని పేర్కొన్నారు. జాతీయ రహదారులుసైతం నత్తకడకసాగుతున్నాయన్నారు. నలుగురు బీజేపీ ఎంపీలు ఉండి తెలంగాణకు నాలుగు రూపాయలు కూడా తేలెదన్నారు. పదేండ్లు కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ పాలమూరుకు ఒక్క పట్టించుకోలేద న్నారు. ఏ విధంగాఏమొఖం పెట్టుకొని ఓట్లు అడగడానికి మళ్లీ వస్తున్నారో ప్రజలు చెప్పాలన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కొడంగల్ నియోజ కవర్గం నుంచి 50వేల ఓట్ల మెజార్టీ ఇవ్వండి మరో రూ.5వేల కోట్లు తెచ్చే బాధ్యత పార్టీ తీసుకుంటుందన్నారు. వికారాబాద్- కృష్ణారైల్వేలైన్, కోస్గిలో సిమెంట్ ఫ్యాక్టరీ రావాలన్నా, పెద్దఎత్తున పరిశ్రమలు రావాలంటే పార్లమెం ట్ ఎన్నికల్లో భారీ మెజార్టీ ఇవ్వాలని పిలుపు నిచ్చారు. యుద్ధం విరామం మాత్రమే ఉంది. పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రంలో 14సీట్లు గెలిస్తేనే మనం గెలిచినట్లని చెప్పారు. కాంగ్రెస్‌ను దెబ్బతీయాలనే బీఆర్ఎస్, బీజేపీ నాటకాలు ఆడుతున్నారని పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన 48గంటల్లోనే ఆరు గ్యారంటీల్లో రెండు అమలు చేశామన్నారు. త్వరలోనే రూ.500గ్యాస్ సిలిండర్ అందజేస్తామన్నారు. వారం రోజుల్లో పథకం అమలు చేస్తామని స్పష్టం చేశారు. పేదలకు కరెంట్ ఉచితంగా ఇవ్వాలనే ఉద్దేశంలో తెల్లరేషన్ కార్డు ఉన్న ప్రతి ఇంటికి 200యూనిట్ల వరకు ఉచితం కరెంట్ అందజేస్తా మన్నారు. వచ్చే నెల15 వరకు రైతు భరోసా, రాబోయే రోజుల్లోరైతురుణ మాఫీఅమలు చేస్తామన్నారు. మహబూబ్‌నగర్ పార్లమెంట్ ఎన్నికల్లో వంశీ చంద్‌ను గెలిపించాలని, కొడంగల్ నియోజకవర్గం నుంచి 50వేల మెజార్టీకి తగ్గకుండా చూడాలని పిలుపునిచ్చారు. సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితుడు చల్లా వంశీచంద్ మాట్లాడుతూ కొడంగల్ గడ్డ సస్యశ్యామంల కాబోతున్నది. పదేండ్లలో తీవ్రమైన అన్యాయం జరిగితే కాంగ్రెస్ అధికారంలో అధికారం లోకి రావడంతో సీఎంగా మన బిడ్డనే ఉండడంతో కొడంగల్- నారా యణపేట ఎత్తిపోతల పథకానికి శ్రీకారం చుట్టారన్నారు. నారాయణపేట, కొడంగల్, మక్తల్ నియోజకవర్గాల్లోలక్ష ఎకరాలకు సాగునీరందుతుంద న్నారు. కొడంగల్ రేపు దేశస్థాయిలో ఆదర్శ నియోజవర్గంగా రూపుదిద్దు కోనున్నదన్నారు. గతంలో కాంగ్రెస్ హయాంలో ఏర్పాటు చేసిన ప్రాజెక్టుల వల్లే ఉమ్మడి పాలమూరుకు నీళ్లందాయి కానీ బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క ఎకరాకు నీళ్లివ్వలే అన్నారు. 15 లోక్‌సభ స్థానాలు గెలుపొందేలా కృషి చేయాలన్నారు. మహబూబ్‌నగర్ లోక్‌సభ నియోజకవర్గానికి సీఎం రేవం త్‌రెడ్డి ఇన్‌చార్జిగా ఉన్నార కాబటి అత్యధిక మెజార్టీతో ఎంపీ స్థానాన్ని గెలిపించాలని కోరారు. మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని రూ.8లక్షల కోట్ల అప్పులకుప్పగా మార్చారన్నారు. అవినీతి కుటుంబ పాలనకు ప్రజలు చమరగీతం పాడారని చెప్పారు. కేసీఆర్ పగటి కలలు కంటున్నారని, పార్లమెంట్‌లో పెద్ద ఎత్తున కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ కొడంగల్ పదేండ్లలో ఏమాత్రం మారలేదన్నారు. గజ్వేల్, సిరిసిల్లకే అభివృద్ధి పరిమితమైందన్నారు. ఫ్లోరైడ్ ప్రభావితప్రాంతం అయిననల్గొండను పట్టించుకోలేదన్నారు. పేదల ఆరోగ్యం దృష్ట్యా రేవంత్‌రెడ్డి సర్కార్ మూసీ ప్రక్షాళనకు నడుం బిగించిందన్నారు. లక్షల కోట్ల అప్పుజేసి కమీషన్ వచ్చే కాళేశ్వరం కట్టిన్రు తప్పా మూసి గురించి ఆలోచించారాఅని ప్రశ్నించారు. ఏ మొఖం పెట్టుకొని కృష్ణా జలా లపై పోరుబాట జరుపుతారని కేసీఆర్‌పై ధ్వజమెత్తారు. అద్భుతం అని చెప్పిన కాళేశ్వరం మూడేండ్లకే కుంగిందన్నారు. హరీశ్‌రావు కమీషన్లు లెక్క తెచ్చి కేసీఆర్‌కు అప్పజెప్పడం తప్ప చేసిందేమి లేదని దుయ్యబట్టారు. కిషన్ రెడ్డి ఐదేండ్లు కేంద్ర మంత్రిగా ఉండికనీసంరూ.100 అయినాతెచ్చావా.. చేతకానీ మంత్రివని ఫైర్‌అయ్యారు. బీజేపీ, బీఆర్ఎస్ ఉండదన్నారు. మరో 20ఏండ్లు కాంగ్రెస్ అధికారంలో ఉంటుందని జోష్యం చెప్పారు. మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ హయాంలో పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి రూ.22 వేల కోట్లు ఖర్చు చేసి కమీషన్లు తిన్నారు తప్పా ఒక్క ఎకరాకు నీళ్లు రాలేద న్నారు. కల్వకుర్తి, నెట్టెంపాడు, భీమా, కోయిల్‌సాగర్ ఉమ్మడి ఆంధ్రప్రదే శ్‌లోనే ప్రారంభించామని గుర్తు చేశారు. కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి దామోదరరాజనర్సింహ, స్పీకర్ గడ్డంప్రసాద్, ఎమ్మెల్యేలుయెన్నం శ్రీనివాస్‌రెడ్డి, జిమధు సూదన్‌రెడ్డి, వాటికి శ్రీహరి, చిట్టెం పర్ణికారెడ్డి, కూచకుళ్ల రాజేశ్వర్‌రెడ్డి, చిక్కుడు వంశీకృష్ణ, జెడ్పీ చైర్‌పర్సన్ వనజ, టీపీసీసీ ఉపాధ్యక్షుడు మల్లురవి, పార్టీ జిల్లా అధ్యక్షుడు రామ్మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

తహసీల్దార్, సర్వేయర్లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

- సిపిఐ రాష్ట్ర రైతుసంఘం కార్యదర్శి అల్వాల్‌రెడ్డి

బాలానగర్, ఫిబ్రవరి21 ప్రభాతవార్త: బాలానగర్ మండల కేంద్రం ముఖ్య కూడలిలోని అంబేద్కర్ విగ్రహం వద్ద తహసిల్దార్, సర్వేయర్ పనితీరును నిరసిస్తూ అల్వాల్‌రెడ్డి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా అల్వా ల్‌రెడ్డి మాట్లాడుతూ బాలానగర్ తహసిల్దార్ ప్రవర్తన సిపిఐ పార్టీ ప్రతి నిధులతో, ప్రజా నాయకులతో, రైతులతో మాట్లాడే భాష దురుసుగా, నిర్లక్ష్యంగా అహంకారంతో కూడుకుని ఉన్నదని, ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. గత 365 రోజుల నుండి వివిధ ప్రజా సమస్యలపై ఫిర్యా దులు, వినతి పత్రాలు అందజేసిన, రెవెన్యూ అధికారులు ప్రధానంగా తహసిల్దార్ స్పందించకపోవడం దారుణమని అన్నారు. బాలానగర్ మండ లంలో వెంచర్ యజమాన్యాల భూకబ్జాలపై, రియల్ వ్యాపారుల భూకబా లపై తగు చర్యలు తీసుకుని రైతులకు న్యాయం చేయాలని, కబ్జా భూము లను రక్షించాలని పలుమార్లు వినతి పత్రం అందజేసిన పని చేయక పోవడంతో పాటు వినతి పత్రాలు, ఫిర్యాదు చేసిన వారిని సీఎం రేవంత్ రెడ్డికి చెప్పుకోపో, నీఇష్టం వచ్చిన పని చేసుకోపో అని తహసిల్దార్, సర్వే యర్ అధికార గర్వంతో మాట్లాడుతున్నారన్నారు. రియల్ వ్యాపారులకు వెంచర్ యజమానులకు అనుకూలంగా పనిచేస్తూ, వారు ఇచ్చే నజరా నాలకు కానులకు లొంగిపోయి పని చేస్తున్నారని అన్నారు. ధరణి చట్టం లో ఉన్న లోపాలను అవకాశంగా చేసుకొని రైతుల భూములు ఇతరులకు రిజిస్ట్రేషన్ చేస్తున్నారని అన్నారు. ఇటీవల హేమాజీపూర్ గౌతాపూర్ బాలా నగర్ గ్రామాలలో కోటి 50 లక్షల విలువ గల భూములు రియల్ వ్యా పారులకు రిజిస్ట్రేషన్ చేసి కొత్త పాస్‌బుక్కులు ఇచ్చారని అన్నారు. గౌతా పూర్, పెద్దయ్యపల్లి, ఎక్కాయపల్లి రియల్ వెంచర్ల కబ్జాలపై ఫిర్యాదు చేసి నెలలు గడుస్తున్నా రెవెన్యూ అధికారులు ఏమాత్రం స్పందించడడం

మాట్లాడుతున్న సిపిఐ రాష్ట్ర రైతుసంఘం కార్యదర్శి అల్వాల్‌రెడ్డి

లేదనిఅన్నారు. చెరువులు, కుంటలు ప్రభుత్వ భూములు కబ్జాల పాలవు తుంటే రక్షించాల్సింది పోయి వారితో కుమ్మక్కై భూములు అన్యాక్రాంతం కావడానికి అన్ని విధాలుగా సహకరిస్తున్నారని అన్నారు. బాలానగర్ మం డల తహసిల్దార్, సర్వేయర్ పనితీరుపై జిల్లా కలెక్టర్‌కు, ఇతర ఉన్నతా ధికారులకు ఫిర్యాదు చేయడంతో పాటు కోర్టులను ఆశ్రయిస్తామని అన్నారు. ప్రధానంగా తహసిల్దార్ శ్రీనివాస్‌రెడ్డి ఓ భూమి విషయంలో మాట్లాడడానికి వెళ్తే సీఎం రేవంత్‌రెడ్డి ఫిర్యాదు చేసి పని చేయించు కోవాలని తాను పనిచేసే ప్రసక్తే లేదని అవమానించే విధంగా మాట్లాడడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఈ ధర్నాకార్యక్రమంలో అల్వా ల్‌రెడ్డితో పాటుసిపిఐ కార్యకర్తలు నాగభూషణం, అనిల్, చెన్నయ్య, బాల చెన్నయ్య, పలువురుమహిళా కార్యకర్తలు పాల్గొన్నారు. దీనిపై బాలానగర్ మండల తహసిల్దార్ శ్రీనివాస్‌రెడ్డిని వివరణ కోరగా అలాం టిదేమి లేదని మేము ఆల్‌రెడీ ఆయన కంప్లైంట్ ఇచ్చిన భూమికి సంబంధించి సర్వే చేయించామని, కానీ అల్వాల్‌రెడ్డికి ఆ సర్వే అనుకూ లంగా లేకపోవడం తో మళ్లీ కంప్లైంట్ చేశారన్నారు. మీరు కావాలంటే పై అధికారులకు వినతిపత్రం ఇచ్చి సర్వే చేయించుకోమని మాత్రమే చెప్పామని, ఎవరితో దురుసుగా ప్రవర్తించలేదని ఈ సందర్భంగా తహసిల